# ఛలో నార్త్ ఈస్ట్!

## పెరుగుతున్న ఫ్లైట్ బుకింగ్స్.. ఓటీటీ కంటెంట్‌తో బూస్ట్



**న్యూఢిల్లీ:** నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వంటి ఓటీటీలు తమ వెబ్‌సిరీస్‌ల షూటింగ్‌లను ఈశాన్య రాష్ట్రాల్లో చేయడంతో అక్కడి పర్యాటక పరిశ్రమకు మేలు జరుగుతోంది. ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 3, పాతాళ్ లోక్ సీజన్ 2 వంటి సిరీస్‌లను ఈశాన్యంలోనే షూట్ చేశారు. దీంతో ఇంఫాల్, అగర్తల, దిమాపూర్ వంటి నగరాలకు విమాన ప్రయాణాలు పెరిగాయి. ఫ్లైట్ బుకింగ్స్ సేవలు అందించే ఇక్సిగో గ్రేట్ ఇండియన్ ట్రావెల్ ఇండెక్స్ 2025 ఈ విషయాన్ని వెల్లడించింది. దీని ప్రకారం జపాన్, దక్షిణ కొరియా దేశాలు భారతీయుల ఫేవరెట్ అంతర్జాతీయ గమ్యస్థానాలుగా నిలిచాయి. మహాకుంభమేళా కారణంగా ఉత్తర ప్రదేశ్ నగరం ప్రయాగరాజ్ కు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. ముఖ్యంగా జెన్ జీ యువత ఆధ్యాత్మిక ప్రయాణాలపై ఆసక్తి చూపుతున్నారు. ముంబై నుంచి ప్రయాగరాజ్ కు ఒక విమాన టికెట్ ధర గరిష్టంగా రూ.92,644 పలికింది. వారణాసిని 2025లో సుమారు 14.7 కోట్ల మంది సందర్శించారు. టైర్ 2, టైర్ 3 నగరాల నుంచి ప్రయాణాలు 80 శాతం వృద్ధిని నమోదు చేశాయని ఇక్సిగో రిపోర్ట్ వెల్లడించింది.

# పీఎన్‌బీకి రూ.2 వేల కోట్లు టోకరా

- ఎస్‌ఆర్‌ఈఐ కంపెనీలకు ఇచ్చిన లోన్లు ఫ్రాడ్‌గా ప్రకటన

**న్యూఢిల్లీ:** ఎస్‌ఆర్‌ఈఐ గ్రూప్ కంపెనీలకు ఇచ్చిన రూ.2 వేల కోట్లకు పైగా లోన్లను ఫ్రాడ్ అకౌంట్స్‌గా ఆర్‌బీఐకి పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) రిపోర్ట్ చేసింది. ఇందులో ఎస్‌ఆర్‌ఈఐ ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్ రూ.1,241 కోట్లు, ఎస్‌ఆర్‌ఈఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ రూ.1,193 కోట్ల మోసాలు ఉన్నాయి. బ్యాంక్ మొత్తం బకాయికి ప్రొవిజన్ చేసింది. నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌ఏఆర్‌సీఎల్) 2023 ఆగస్టులో ప్రపోజ్ చేసిన రిజల్యూషన్ ప్లాన్ ప్రకారం ఎస్‌ఆర్‌ఈఐ ఇన్‌ఫ్రా ఫైనాన్స్ బోర్డులో భారీ మార్పులు జరిగాయి. మరోవైపు పీఎన్‌బీకి ఈ ఏడాది సెప్టెంబర్‌తో ముగిసిన క్వార్టర్‌లో రూ.4,904 కోట్ల నికర లాభం వచ్చింది. ఇది గత సంవత్సరం సెప్టెంబర్ క్వార్టర్ కంటే 14 శాతం ఎక్కువ. బ్యాంక్ ఆపరేటింగ్ లాభం క్యూ2లో రూ.7,227 కోట్లుగా, ఏప్రిల్-సెప్టెంబర్‌లో రూ.14,308 కోట్లుగా నమోదయ్యాయి. పీఎన్‌బీ గ్రాస్ ఎన్‌పీఏల రేషియో సెప్టెంబర్ చివరి నాటికి 4.48 శాతం నుంచి 3.45 శాతానికి మెరుగుపడింది.



# సెన్సెక్స్ 367 పాయింట్లు డౌన్

- 98 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ

**ముంబై:** విదేశీ నిధులు వెళ్లిపోవడం, దేశీయంగా సానుకూల అంశాలు లేకపోవడంతో బీఎస్‌ఈ సెన్సెక్స్ శుక్రవారం 367 పాయింట్లు పతనమైంది. వరుసగా మూడో రోజు కూడా మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. 30 షేర్ల బీఎస్‌ఈ సెన్సెక్స్ 0.43 శాతం తగ్గి 85,041.45 వద్ద స్థిరపడింది. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 99.80 పాయింట్లు క్షీణించి 26,042.30 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, హెచ్‌సీఎల్ టెక్ నష్టపోగా, టైటాన్, ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్ లాభపడ్డాయి. ఐటీ, రియల్ ఎస్టేట్ రంగాలు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. బీఎస్‌ఈ స్మాల్ క్యాప్ 0.34 శాతం, మిడ్ క్యాప్ 0.18 శాతం మేర తగ్గాయి. ఎఫ్‌ఐఐలు రూ.1,721.26 కోట్ల విలువైన షేర్లను అమ్మేశారు.

# జీఎస్‌టీ తగ్గింపుతో జోష్

- పెరిగిన హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలు
- నివా బూపా సీఈఓ కృష్ణన్ వెల్లడి



**హైదరాబాద్, వెలుగు:** మనదేశ బీమా రంగం 2025లో కీలక మార్పులకు లోనైందని, ఆరోగ్యం, వ్యక్తిగత ప్రమాద, ప్రయాణ బీమాలకు జీఎస్‌టీ నుంచి పూర్తి మినహాయింపు లభించడంతో కంపెనీలకు మేలు జరిగిందని నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్ సీఈఓ కృష్ణన్ రామచంద్రన్ అన్నారు. సబ్‌కా బీమా సబ్‌కీ రక్ష బిల్లు ద్వారా బీమా కంపెనీల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని 74 శాతం నుంచి 100 శాతానికి పెంచడాన్ని స్వాగతించారు. దీని వల్ల గ్లోబల్ నైపుణ్యం, పోటీతత్వం పెరుగుతాయని అన్నారు. "స్టాండఎలోన్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలు 10.4 శాతం పెరిగి రూ.3,622 కోట్లకు చేరాయి. 2047 నాటికి అందరికీ బీమా లక్ష్యంతో ఈ రంగం ముందుకు సాగుతోంది. 90 శాతం పాలసీలు డిజిటల్ రూపంలో జారీ అవుతున్నాయి. 60 నుంచి 70 శాతం క్లెయిమ్‌లు నగదు రహిత పద్ధతిలో జరుగుతున్నాయి. ఏఐ వాడకం క్లెయిమ్‌ల పరిష్కారం వేగవంతం చేసింది. మహిళలు, వృద్ధులు, ఎంఎస్‌ఎంఈల కోసం ప్రత్యేక ఉత్పత్తులు అందుబాటులోకి వచ్చాయి" అని రామచంద్రన్ వివరించారు.

# 2026లో పెరగనున్న హోటల్ రూమ్స్ ధరలు

- 5-6 శాతం వృద్ధి ఉంటుంది: హెచ్‌వీఎస్ అనరాక్



**న్యూఢిల్లీ:** ఇండియాలో 2026లో హోటల్ రూమ్ సగటు ధరలు 5-6 శాతం పెరిగి ఒక రాత్రికి రూ.9,400-రూ.9,700 రేంజ్‌కి చేరనున్నాయి. కన్సల్టెన్సీ కంపెనీ హెచ్‌వీఎస్ అనరాక్ ప్రకారం, 2025లో గదుల ధరలు 7 శాతం పెరిగి రూ.8,800-రూ.9,200 మధ్య స్థిరపడ్డాయి. ఆక్యుపెన్సీ 65-67 శాతం వద్ద ముగిసింది. డిమాండ్ సరఫరా కంటే ఎక్కువగా ఉండటం, దేశీయ పర్యాటకం, కార్పొరేట్ ట్రావెల్, అంతర్జాతీయ రాకలు పెరగడం వృద్ధికి కారణమవుతున్నాయి. "2026లో రెవెన్యూ పెర్ అవైలబుల్ రూమ్ (రెవ్‌పార్) సగటున రూ.6,300-రూ.6,800కు చేరుతుంది. జియో వరల్డ్, యశోభూమి, భారత్ మండపం వంటి కన్వెన్షన్ సెంటర్లు ఎంఐసీఈ (మీటింగ్స్ ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్సెస్, ఎగ్జిబిషన్స్) డిమాండ్‌ను పెంచుతున్నాయి" అని హెచ్‌వీఎస్ అనరాక్ అంచనావేసింది. డాలర్ పరంగా రూమ్ సగటు ధరలు 2007-08 పీక్స్ కంటే తక్కువగా ఉన్నా, దేశీయంగా ఆల్‌టైమ్ హైలో ఉన్నాయి. మిడ్‌స్కేల్, అప్పర్ మిడ్‌స్కేల్ హోటళ్లు 50 శాతం పైగా కొత్త సరఫరా కలిగి ఉన్నాయి. మరోవైపు ఎక్కువ లాంగ్ వీకెండ్స్ ఉండటం వల్ల కొత్త సంవత్సరంలో షార్ట్ లీజర్ ట్రావెల్ పెరుగుతుందని అంచనా. దీంతో హోటల్ ఇండస్ట్రీ లాభపడనుంది.

## బ్యాంకుల్లోకి విదేశీ పెట్టుబడుల విలువ

# రూ.1.34 లక్షల కోట్లు

## ఈ ఏడాది మెరిసిన బీఎఫ్‌ఎస్‌ఐ సెక్టార్



- యెస్ బ్యాంక్, శ్రీరామ్ ఫైనాన్స్, ఆర్‌బీఎల్‌లోకి భారీగా వచ్చిన ఇన్వెస్ట్‌మెంట్లు
- ఇన్సూరెన్స్‌లో 100 శాతం ఎఫ్‌డీఐతో మరిన్ని అవకాశాలు

**న్యూఢిల్లీ:** బ్యాంకింగ్ సెక్టార్‌కు 2025 బాగా కలిసొచ్చింది. ఇండియాలోని ఫైనాన్షియల్ కంపెనీలు, బ్యాంకులలో వాటాలను కొనుగోలు చేయడానికి విదేశీ ఇన్వెస్టర్లు ఎగబడ్డారు. ఈ ఏడాది బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్‌ఎస్‌ఐ) సెక్టార్‌లోకి సుమారు 15 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.1.34 లక్షల కోట్లు) విదేశీ పెట్టుబడులు వచ్చాయి. విదేశీ బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, ప్రైవేట్ ఈక్విటీ ఫండ్లు, సావరిన్ ఇన్వెస్టర్లు ఆసక్తి చూపించారు. జపనీస్ ఫైనాన్షియల్ కంపెనీ మిత్సుబిషి యూఎఫ్‌జే ఫైనాన్షియల్ గ్రూప్, శ్రీరామ్ ఫైనాన్స్‌లో 20 శాతం వాటా కోసం 4.4 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేసింది. ఎమిరేట్స్ ఎన్‌బీడీ ఆర్‌బీఎల్ బ్యాంక్‌లో 60 శాతం నియంత్రణ వాటా కొనుగోలు చేయగా, యెస్ బ్యాంక్‌లో 25 శాతం వాటాను సుమిటోమో మిత్సుయి దక్కించుకుంది. ఈ డీల్స్‌ను చూస్తే భారత ఆర్థిక వ్యవస్థపై గ్లోబల్‌గా నమ్మకం పెరుగుతోందని అర్థమవుతుంది.

**అప్పులివ్వడం పెరిగింది..**

భారతదేశంలో క్రెడిట్ డిమాండ్ (అప్పులివ్వడం) వేగంగా పెరుగుతోంది. వినియోగం ఊపందుకోవడం, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎస్‌ఎంఈలు) ఫార్మలైజ్ అవ్వడం, డిజిటల్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ పెరగడం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఖర్చులు ఎక్కువవ్వడంతో ఫైనాన్షియల్ కంపెనీలకు ఫుల్ డిమాండ్ ఉంది. బ్యాంకులు బ్యాలెన్స్ షీట్లు బాగుండడం కూడా కలిసొస్తోంది.

### 2026లోనూ దూకుడు?

ఈ ఏడాది జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ బజాజ్ అలియాంజ్‌లో అలియాంజ్ వాటాను బజాజ్ గ్రూప్ కొనుగోలు చేసింది. బ్లాక్‌స్టోన్, వార్‌బర్గ్ పింకస్, ఏడీఐఏ, బెయిన్ క్యాపిటల్ వంటి ప్రైవేట్ ఈక్విటీ ఫండ్లు, సావరిన్ ఫండ్లు ఫెడరల్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, మణప్పురం ఫైనాన్స్ వంటి సంస్థల్లో భారీగా పెట్టుబడులు పెట్టాయి. కొత్త సంవత్సరంలో కూడా బీఎఫ్‌ఎస్‌ఐ సెక్టార్‌లోకి భారీగా ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్లు వస్తాయని, రెగ్యులేటరీ అడ్డంకులు తగ్గడమే కారణమని ఎనలిస్టులు పేర్కొన్నారు. ఆర్‌బీఐ విదేశీ యాజమాన్యం, గవర్నెన్స్ నిబంధనలపై స్పష్టత ఇవ్వడం, పారదర్శకత పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచిందన్నారు. రిటైల్, ఎస్‌ఎంఈ లెండింగ్, టెక్నాలజీ, ప్రొడక్ట్ ఇన్నోవేషన్ వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని, కన్సాలిడేషన్ పెరిగి, బలమైన సంస్థలు ముందుకు రావచ్చని అభిప్రాయపడ్డారు. ఇన్సూరెన్స్‌లో ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ (ఎఫ్‌డీఐ) పరిమితిని 100 శాతానికి కేంద్రం పెంచింది. దీంతో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించొచ్చని తెలిపారు.

## బొండాడ ఇంజనీరింగ్‌కు

# భారీ ఆర్డర్

**హైదరాబాద్, వెలుగు:** బొండాడ ఇంజనీరింగ్ లిమిటెడ్ ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ నుంచి రూ.392 కోట్ల విలువైన కాంట్రాక్ట్ దక్కించుకుంది. ఉత్తరప్రదశ్‌లోని లలిత్ పూర్ లో 300 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్ పనులు చేపట్టనుంది. ఈ ప్రాజెక్ట్ కింద ఇంజనీరింగ్, ప్రొక్యూర్ మెంట్, ఇన్ స్టాలేషన్, కమిషనింగ్ పనులను పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత మూడేళ్ల పాటు నిర్వహణ బాధ్యతలను కూడా బొండాడ ఇంజనీరింగే చూసుకుంటుంది. 15 నెలల్లో ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఆర్డర్ రావడం పట్ల కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బొండాడ రాఘవేంద్రరావు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కంపెనీ ఈపీసీ ఆర్డర్ బుక్ 3.3 గిగావాట్లను దాటిందని, దేశంలోని గ్రీన్ ఎనర్జీ లక్ష్యాల సాధనలో తాము కీలక పాత్ర పోషిస్తున్నామని ఆయన తెలిపారు.

# ఆర్‌టీసీలో సూపర్‌వైజర్ ట్రైనీ పోస్టులు



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్‌టీసీ)లో ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రైనీ, మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీ పోస్టుల భర్తీకి తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చు. 2025, డిసెంబర్ 30 నుంచి అప్లికేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. అప్లికేషన్లు సమర్పించడానికి చివరి తేదీ 2026, జనవరి 20.

**ఖాళీల సంఖ్య:** 198. ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రైనీ (టీఎస్‌టీ) 84, మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీ (ఎంఎస్‌టీ) 114.

**ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రైనీ (సమీప జోన్ క్యాడర్ (సీజెడ్‌సీ)**

సీజెడ్‌సీ I - జోన్-I కాళేశ్వరం 08, జోన్-II బాసర 11, జోన్ -III రాజన్న 13.

సీజెడ్‌సీ-II జోన్-IV భద్రాద్రి 12, జోన్ V యాదాద్రి 09, VII జోగులాంబ 06.

సీజెడ్‌సీ-III జోన్ VI చార్మినార్ 25.

**మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీ (సమీప జోన్ క్యాడర్ (సీజెడ్‌సీ)**

సీజెడ్‌సీ -I జోన్-I కాళేశ్వరం 12, జోన్-II బాసర 17, జోన్-III రాజన్న 19.

సీజెడ్ సీ-II జోన్IV భద్రాద్రి 13, జోన్ V యాదాద్రి 11, VII జోగులాంబ 08.

సీజెడ్‌సీIII జోన్ -VI చార్మినార్ 34.

**గమనిక:** ఎల్‌ఆర్- లిమిటెడ్ రిక్రూట్‌మెంట్ (బ్యాక్ లాగ్) అన్ని ఖాళీలను రెవెన్యూ జోన్ల వారీగా లోకల్ అభ్యర్థులతో మాత్రమే భర్తీ చేస్తారు.

**ఎలిజిబిలిటీ:** పురుష, మహిళా అభ్యర్థులు అందరూ అర్హులే. మొత్తం ఖాళీల్లో 33 -1/2 శాతం మహిళలకు రిజర్వు చేయబడతాయి.

**విద్యార్హతలు**

**ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రైనీ:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి 2025, జులై 1 నాటికి ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించి ఉండాలి.

**మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీ:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ/ కళాశాల నుంచి 2025, జులై 1 నాటికి మెకానికల్/ ఆటోమొబైల్ ఇంజినీరింగ్ లో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. మెకానికల్/ ఆటోమొబైల్ ఇంజినీరింగ్‌లో బి.టెక్/ బీఈ/ ఏఎంఐఈ పూర్తి అభ్యర్థులు కూడా అర్హులే.

**వయో పరిమితి ( 2025, జులై 01 నాటికి):**

**కనీస వయస్సు:** 18 ఏండ్లు.

**గరిష్ట వయస్సు:** 25 ఏండ్లు.

**సడలింపు:** తెలంగాణ ప్రభుత్వం 2024, ఆగస్టు 02న జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం. 30 ప్రకారం ప్రత్యక్ష నియామకాలకు గరిష్ట వయోపరిమితిని 12 ఏండ్లు పొడిగించారు. దీని ప్రకారం గరిష్ట వయోపరిమితి 37 ఏండ్లు.

ఎక్స్‌సర్వీస్‌మన్ మూడేండ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 ఏండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

**అప్లికేషన్:** ఆన్‌లైన్ ద్వారా.

**అప్లికేషన్ ప్రారంభం:** డిసెంబర్ 30.

**అప్లికేషన్ ఫీజు:** తెలంగాణ లోకల్ ఎస్సీ, ఎస్టీలకు రూ.400. ఇతరులకు రూ.800.

**లాస్ట్ డేట్:** 2026, జనవరి 20.

**సెలెక్షన్ ప్రాసెస్:** రాత పరీక్షలో కనబర్చిన ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

**పూర్తి వివరాలకు www.tgprb.in వెబ్‌సైట్‌ను సంప్రదించండి.**

**ఎగ్జామ్ ప్యాటర్న్**

**ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రైనీ:** ప్రశ్నలు మల్టిపుల్ చాయిస్ రూపంలో ఉంటాయి. సూపర్‌వైజర్ ఆప్టిట్యూడ్ 60 ప్రశ్నలు 60 మార్కులకు, న్యూమరికల్ ఆప్టిట్యూడ్ 40 ప్రశ్నలు 40 మార్కులకు, రీజనింగ్ 40 ప్రశ్నలు 40 మార్కులకు, జనరల్ ఇంగ్లిష్ 30 ప్రశ్నలు 30 మార్కులకు, జనరల్ నాలెడ్జ్ 30 ప్రశ్నలు 30 మార్కులకు అడుగుతారు. మొత్తం 200 ప్రశ్నలు 200 మార్కులకు ఎగ్జామ్ ఉంటుంది. ఎలాంటి నెగెటివ్ మార్కులు లేవు.

**మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీ:** ప్రశ్నలు మల్టిపుల్ చాయిస్ రూపంలో ఉంటాయి. సూపర్‌వైజర్ ఆప్టిట్యూడ్ 60 ప్రశ్నలు 60 మార్కులకు, ఇంజినీరింగ్ ఆప్టిట్యూడ్ 40 ప్రశ్నలు 40 మార్కులకు, రీజనింగ్ 40 ప్రశ్నలు 40 మార్కులకు, జనరల్ ఇంగ్లిష్ 30 ప్రశ్నలు 30 మార్కులకు, జనరల్ నాలెడ్జ్ 30 ప్రశ్నలు 30 మార్కులకు అడుగుతారు. మొత్తం 200 ప్రశ్నలు 200 మార్కులకు ఎగ్జామ్ ఉంటుంది. ఎలాంటి నెగెటివ్ మార్కులు లేవు.

ప్రశ్నలు ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూ భాషల్లో ఇస్తారు. జనరల్ ఇంగ్లిష్ , ఇంజినీరింగ్ ఆప్టిట్యూడ్ ప్రశ్నలు కేవలం ఇంగ్లిష్‌లో మాత్రమే ఉంటాయి.

**కనీస అర్హత మార్కులు:** ఓసీ, ఈడబ్ల్యూఎస్ 40 శాతం, బీసీ 35 శాతం, ఎస్సీ/ఎస్టీలు 30 శాతం సాధించాల్సి ఉంటుంది.

**జోన్ వారీగా ఎంపిక:** మొత్తం పోస్టుల్లో 5 శాతం పోస్టులను ఓపెన్ మెరిట్ ప్రకారం భర్తీ చేస్తారు. మిగిలిన 95 శాతం పోస్టులను సంబంధిత జోన్ల స్థానిక అభ్యర్థులతో భర్తీ చేస్తారు.

**శిక్షణ, సర్వీస్ బాండ్:** ఎంపికైన అభ్యర్థులకు 12 నెలల శిక్షణ ఉంటుంది. శిక్షణ తర్వాత ఐదేండ్లు కార్పొరేషన్‌లో సర్వీస్ చేయడానికి ఇండెమ్నిటీ బాండ్‌ను ఇవ్వాల్సి ఉంటుంది.

**శిక్షణ కాలం (12 నెలలు):** ఎంపికైన అభ్యర్థులకు స్టైఫండ్ చెల్లిస్తారు. డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్)/ డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానిక్) మినిమమ్ టైం స్కేల్ చెల్లిస్తారు.

**శిక్షణ తర్వాత:** శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులను డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్)/ డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానిక్)గా రెగ్యులర్ సర్వీసులో నియామకం అవుతారు.

## బ్రిక్ ఎన్‌ఏబీఐలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ

బ్రిక్ నేషనల్ అగ్రి ఫుడ్ అండ్ బయోమాన్యుఫ్యాక్చరింగ్ ఇన్‌స్టిట్యూట్ (బ్రిక్ ఎన్‌ఏబీఐ) జేఆర్‌ఎఫ్, ఫీల్డ్ అసిస్టెంట్, ఇతర పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

**పోస్టులు:** 12.

**ఎలిజిబిలిటీ:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ/ కళాశాల నుంచి సంబంధిత రంగాల్లో మాస్టర్స్ డిగ్రీ/పీహెచ్‌డీ, లైఫ్ సైన్స్/కెమికల్ సైన్స్/ఫుడ్ టెక్నాలజీలో బ్యాచిలర్ డిగ్రీ, 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించి ఉండాలి.

**వాక్ ఇన్ ఇంటర్వ్యూ:** 2026, జనవరి 08.

**సెలెక్షన్ ప్రాసెస్:** పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

**పూర్తి వివరాలకు nabi.res.in వెబ్‌సైట్‌ను సందర్శించండి.**

# ఐఐఎంసీలో నాన్ టీచింగ్ పోస్టులు



ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ (ఐఐఎంసీ) నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా అప్లై చేయవచ్చు. అప్లికేషన్ సమర్పించడానికి చివరి తేదీ 2026, జనవరి 12.

**పోస్టుల సంఖ్య:** 51. (సెక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్, ప్రొఫెషనల్ అసిస్టెంట్, జూనియర్ ప్రోగ్రామర్, అప్పర్ డివిజన్ క్లర్క్, స్టెనోగ్రాఫర్)

**ఎలిజిబిలిటీ:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ/ కళాశాల నుంచి లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ, ఏదైనా డిగ్రీ, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ బ్రాంచ్‌తో బి.టెక్./బీఈ. లేదా ఎంసీఏ/ ఎంఎస్సీ (కంప్యూటర్ సైన్స్)లో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. ఉద్యోగానుభవం తప్పనిసరి.

**గరిష్ట వయోపరిమితి:** యూడీసీ, స్టెనోగ్రాఫర్ పోస్టులకు 32 ఏండ్లు. ఇతర పోస్టులకు 35 ఏండ్లు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వ్డ్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

**అప్లికేషన్:** ఆన్‌లైన్ ద్వారా.

**అప్లికేషన్ ఫీజు**

**గ్రూప్–ఏ పోస్టులు:** జనరల్, ఓబీసీలకు రూ.1500, ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు/ పీడబ్ల్యూబీడీ/ ఎక్స్ సర్వీస్‌మన్ అభ్యర్థులకు రూ.750.

**గ్రూప్-బి పోస్టులు:** జనరల్, ఓబీసీలకు రూ.1000, ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు/ పీడబ్ల్యూబీడీ/ ఎక్స్ సర్వీస్‌మన్ అభ్యర్థులకు రూ.500.

**గ్రూప్-సి పోస్టులు:** జనరల్, ఓబీసీలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు/ పీడబ్ల్యూబీడీ/ ఎక్స్ సర్వీస్‌మన్ అభ్యర్థులకు రూ. 250.

**లాస్ట్ డేట్:** 2026, జనవరి 12.

**సెలెక్షన్ ప్రాసెస్**

గ్రూప్-ఏ పోస్టులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఉంటుంది.

గ్రూప్-బీ, సీ పోస్టులకు రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ ఉంటాయి.

**పూర్తి వివరాలకు iimcnt.samarath.edu.in వెబ్‌సైట్‌ను సంప్రదించండి.**

# ప్రభాత వెలుగు సక్సెస్

## కరెంట్ అఫైర్స్

### రాష్ట్రీయ ప్రేరణా స్థల్



మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి 101వ జయంతి పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ లక్నోలో జాతీయ స్మారక కేంద్రం రాష్ట్రీయ ప్రేరణ స్థల్‌ను జాతికి అంకితం చేశారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని గోమతి నదీ తీరంలో 65 ఎకరాల విస్తీర్ణంలో రూ. 230 కోట్ల ఖర్చుతో రాష్ట్రీయ ప్రేరణా స్థల్‌ను నిర్మించారు. ఒకప్పుడు చెత్త డంపింగ్ యార్డుగా ఉన్న ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చారు. ఇక్కడ మియవాకీ పద్ధతిలో 50,000 చెట్లను పెంచి పచ్చదనాన్ని నింపారు. ఈ స్మారక కేంద్రంలో జనసంఘ్ స్థాపకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ, ఏకాత్మ మానవతావాద సిద్ధాంతకర్త దీన్ దయాళ్ ఉపాధ్యాయ, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి 65 అడుగుల ఎత్తు కలిగిన కాంస్య విగ్రహాలను ఆవిష్కరించారు.

### కే-4 అణుక్షిపణి ప్రయోగం సక్సెస్

భారత నావికాదళం, డీఆర్‌డీఓ సంయుక్తంగా బంగాళాఖాతంలో నిర్వహించిన కే-4 బాలిస్టిక్ మిస్సైల్ పరీక్ష విజయవంతమైంది. దీంతో శత్రు దేశాలపై సముద్రం లోపలి నుంచి కూడా దాడి చేయగలిగే సత్తాను భారత్ సొంతం చేసుకున్నది.

**కే–4 క్షిపణి:** ఇది కే-4 అనే జలాంతర్గామి నుంచి ప్రయోగించే బాలిస్టిక్ క్షిపణి. ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ మిస్సైల్ రకానికి చెందింది. ఈ క్షిపణి బరువు 17 టన్నులు. ఇది 2000 కిలోల అణ్వాయుధాన్ని మోసుకెళ్లగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉన్నది. ఇందులో రెండు దశల ఘన ఇంధన రాకెట్ మోటార్లను అమర్చారు. రింగ్ లేజర్ గైరోస్కోప్ (ఆర్‌ఎల్‌జీ) ఆధారిత నావిగేషన్ సిస్టమ్‌ను వాడటం ద్వారా ఇది జీరో సర్క్యులర్ ఎర్రర్ ప్రాబబిలిటీ (జీరో సీఈపీ)ని సాధిస్తుంది. అంటే లక్ష్యాన్ని పిన్ పాయింట్ కచ్చితత్వంతో ఛేదిస్తుంది.

### అత్యంత భారీ ఉపగ్రహం బ్లూబర్డ్



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఐఎస్‌ఆర్‌ఓ) తన అత్యంత శక్తివంతమైన రాకెట్ ద్వారా అత్యంత బరువైన ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టి రికార్డు సృష్టించింది. ఎల్‌ఎంవీ3-ఎం6 రాకెట్ ద్వారా 6100 కిలోల బరువున్న బ్లూబర్డ్ ఉపగ్రహాన్ని లో ఎర్త్ ఆర్బిట్ (ఎల్‌ఈఓ)లో విజయవంతంగా ప్రవేశపెట్టింది. ఇస్రో చరిత్రలో ఇప్పటివరకు ప్రయోగించిన అత్యంత బరువైన ఉపగ్రహం ఇదే. డిసెంబర్ 24న ఉదయం 8.54 గంటలకు ఉపగ్రహ ప్రయోగం చేపట్టగా కేవలం 15.7 నిమిషాల్లో నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇది ఇస్రో వాణిజ్య విభాగం ఎన్‌ఎస్‌ఐఎల్ (న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్) చేపట్టిన మిషన్.

**ఎల్‌వీఎం3 (బాహుబలి రాకెట్):** ఈ రాకెట్ పూర్తి పేరు లాంచ్ వెహికల్ మార్క్-3. గతంలో జీఎస్‌ఎల్ వీ ఎంకే-III అని పిలిచేవారు. దీనిని ఇస్రో బాహుబలి లేదా ఫ్యాట్ బాయ్ అని పిలుస్తారు. లో ఎర్త్ ఆర్బిట్ (ఎల్‌ఈవో) కు 8000 కిలోల బరువున్న ఉపగ్రహాలను మోసుకెళ్లగలిగే సామర్థ్యం కలిగి ఉన్నది.

**దశలు:** ఇది మూడు దశల రాకెట్.

**1. ఘన ఇంధనం (ఎస్200):** రెండు స్ట్రాపాన్ మోటార్లు.

**2. ద్రవ ఇంధనం (ఎల్110):** కోర్ స్టేజ్ (వికాస్ ఇంజిన్)

**3. క్రయోజనిక్ దశ (సీ25):** పై దశ (సీఈ-20 ఇంజిన్- స్వదేశీ పరిజ్ఞానం).

# మానవ సేవే మాధవ సేవ

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

**జనరల్ స్టడీస్**

**ఇండియన్ హిస్టరీ**

## మత, సాంఘిక సంస్కరణ ఉద్యమాలు

పాశ్చాత్య దేశాల్లో మేధాసంపత్తి, వ్యక్తి వాదం ఆధిక్యంలో ఉన్నప్పుడు భారతీయులకు పశ్చిమ దేశాలతో సాన్నిహిత్యం ఏర్పడింది. తొలి దశలో పాశ్చాత్య విద్యను అభ్యసించిన భారతీయులు విదేశీ సంస్కృతిపై వ్యామోహంతో వారి వేషధారణ, అలవాట్లు, మత భావాల పట్ల ఆకర్షితులయ్యారు. ఈ క్రమంలోనే 19వ శతాబ్దంలో భారతీయుల్లో జాతీయ భావం అంకురించింది. రాజా రామ్మోహన్‌రాయ్ తదితరులు మత, సాంఘిక సంస్కరణోద్యమాలు సాగించారు. ఫలితంగా హిందూ సమాజంలో సంస్కరణలొచ్చాయి. ఈ సంస్కర్తల ప్రభావం జాతీయోద్యమంపై ప్రసరించింది.

## రాజా రామ్మోహన్‌రాయ్

హిందూ మత సాంస్కృతిక పునరుజ్జీవనానికి రాజా రామ్మోహన్‌రాయ్ (1772–1833) నాంది పలికాడు. ఈయన బెంగాల్‌లోని రాధానగరంలో ఉన్నత బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఇతడి తండ్రి రమాకాంత్ రాయ్ జమీందారు. రాయ్ చిన్నతనంలోనే బెంగాలీ, అరబిక్, పర్షియన్, సంస్కృత భాషలను నేర్చుకున్నాడు. తర్వాత ఇంగ్లిష్, ఫ్రెంచ్, లాటిన్, గ్రీకు, హిబ్రూ భాషలపై పట్టు సాధించాడు. హిందూ, ముస్లిం, క్రైస్తవ గ్రంథాలను కూలంకషంగా చదివాడు. రాయ్ 1805లో ఈస్టిండియా కంపెనీలో చేరి తొమ్మిదేళ్లు ఉద్యోగం చేశాడు. కానీ ఉద్యోగంలో సంతృప్తి కలగలేదు. సనాతన హిందూ ఆచారాల్లోని దోషాలు నశించి, సమాజం అభివృద్ధి చెందాలంటే ఆంగ్ల విద్య నేర్చుకోవాలని, తద్వారా ప్రజలను చైతన్యవంతం చేయడం సాధ్యమవుతుందని భావించాడు.

### బ్రహ్మ సమాజ స్థాపన (1828)

రాయ్ 1828లో బ్రహ్మసమాజాన్ని స్థాపించాడు. దేవుడొక్కడేనని, ఉపనిషత్తుల్లో పేర్కొన్న మార్గమే మోక్షసాధన అని బోధించాడు. విగ్రహారాధను నిరసించాడు. సర్వమానవ సమానత్వాన్ని బోధించాడు. పరమత సహనం చూపాలని, మానవ కోటిని ఉద్ధరించాలని ప్రబోధించాడు. ఈ మతం హిందూ మతాన్ని వదల్లేకపోయినా పాశ్చాత్య ఉదార వైఖరి అవలంబించిందని మెకనాల్డ్ విశ్లేషించాడు.

### సాంఘిక దురాచారాలపై..

మత బోధనలే కాకుండా హిందూ మతంలోని సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి రాయ్ నడుం బిగించాడు. 1811లో తన సోదరుడు జగన్ మోహన్ రాయ్ మరణించినప్పుడు ఆయన భార్యను కూడా చితిపై ఉంచి దహనం చేయడం చూసి రాయ్ హృదయం ద్రవించింది. సతీసహగమనం, బాల్యవివాహాలను నిర్మూలించాలని భావించాడు. ఉపన్యాసాలు, పత్రికల ద్వారా తన భావాలను ప్రచారం చేశాడు. విలియం బెంటింగ్ 1829లో సతీసహగమన నిషేధ చట్టాన్ని రూపొందించడంలో రాజా రామ్మోహన్‌రాయ్ కృషి దాగి ఉంది. బాల్యవివాహాలను రద్దు చేయడానికి, కుల వ్యవస్థ నిర్మూలనకు, స్త్రీ జనోద్ధరణకు నిర్విరామ కృషి చేశాడు.

### విద్యాసేవ

ఆంగ్ల విద్యను అభ్యసించనిదే దేశం బాగుపడదని భావించిన రాయ్ ఆంగ్ల విద్యను ప్రోత్సహించాడు. 1830లో అలెగ్జాండర్ డఫ్ ఆంగ్ల పాఠశాలను నెలకొల్పినప్పుడు, మెకాలే ఇంగ్లిష్ విద్యను ప్రవేశపెట్టినప్పుడు సమర్థించాడు. తన భావాలను ప్రచారం చేయడానికి సంబంధకౌముది అనే బెంగాలీ వార పత్రికను, మీరట్- ఉల్- అక్బర్ అనే పారశీక పత్రికను నడిపాడు. పత్రికా స్వాతంత్ర్యం కోసం పాటుపడ్డాడు. విలియం బెంటింగ్ రాయ్ ఘనతను గుర్తించి 'రాజా' బిరుదుతో సత్కరించి ఇంగ్లండ్‌కు పంపాడు. 1833లో బ్రిస్టల్ నగరంలో రాయ్ మరణించాడు. అతడి మరణానంతరం దేవేంద్రనాథ్ ఠాగూర్, కేశవచంద్రసేన్ బ్రహ్మ సమాజ ఆశయాలను కొనసాగించారు.

## స్వామి దయానంద సరస్వతి

ఆర్య సమాజ స్థాపకుడు స్వామి దయానంద సరస్వతి (1824–1883). ఈయన గుజరాత్‌లోని మోర్వి గ్రామంలో జన్మించాడు. ఇతణ్ని హిందూ సాంస్కృతిక పునరుజ్జీవనానికి మూల పురుషుడిగా పేర్కొంటారు. దయానంద సరస్వతి అసలు పేరు మూల్‌శంకర్ తివారి. ఇతడికి చిన్నతనం నుంచే ఆధ్యాత్మిక చింతన ఎక్కువ. ఇది వయస్సుతో పాటు పెరగడంతో వివాహాన్ని తిరస్కరించి ఇల్లు వదిలివెళ్లాడు. అనేక పుణ్యక్షేత్రాలు, పుణ్య పురుషలను దర్శించి సన్యాసాశ్రమం స్వీకరించాడు. చివరకు మధురలో విరజానందుడనే గురువు వద్ద వేదాలు అభ్యసించాడు. సత్యార్థ్ ప్రకాశ్ అనే గ్రంథాన్ని రచించాడు. ఇందులో తన భావాలను ప్రకటించాడు. అవి..

1) దేవుడొక్కడే 2) విగ్రహారాధన పనికిరాదు 3) వేదాలు విజ్ఞాన గనులు. వేదోక్తమయిన హిందూ మతం అన్నిటికన్నా మిన్న 4) మోక్షానికి సత్ప్రవర్తన అవసరం 5) జాతి ఐక్యతకు ఏకమతం ఉండాలని భావించాడు. వేరే మతాల్లో చేరిన హిందువులను తిరిగి సొంత మతంలోకి మార్చడానికి శుద్ధి అనే పద్ధతిని ప్రవేశపెట్టాడు. ఈ సిద్ధాంతాలే ఆర్య సమాజానికి మూల సూత్రాలయ్యాయి. తన సిద్ధాంతాలను ప్రచారం చేయడానికి 1875లో ఆర్య సమాజాన్ని స్థాపించాడు.

కులభేదం, అంటరానితనం, బాల్య వివాహాలను ఖండించి స్త్రీ జనోద్ధరణ, వెనుకబడిన జాతుల అభివృద్ధి కోసం కృషి చేశాడు. 1883లో ఆయన మరణించాక స్వామి శ్రద్ధానందుడు, లాలా లజపతి రాయ్, లాలా హంసరాజ్ మొదలైనవారు ఆర్యసమాజాన్ని ప్రచారం చేశారు.

## రామకృష్ణ పరమహంస

భారతీయ ఆధ్యాత్మిక తత్వానికి మారో రూపం రామకృష్ణ పరమహంస. ఈయన అసలు పేరు గదాధర్ చటోపధ్యాయ్. 1833లో బెంగాల్‌లోని కామర్పుకూర్ గ్రామంలో జన్మించాడు. ఈయన గొప్ప భక్తుడు. చిన్నతనం నుంచి ఆధ్యాత్మిక చింతన ఎక్కువ. కలకత్తాలోని దక్షిణేశ్వర్‌లో ఇతడి సోదరుడు రామ్ కుమార్ ఛటర్జీ అర్చకుడిగా పనిచేసేవాడు. దీంతో రామకృష్ణుడు కూడా దక్షిణేశ్వర్‌లో నివసించేవాడు. కొద్ది కాలానికి రామకృష్ణ పరమహంస అక్కడి కాళీమాత ఆలయానికి అర్చకుడయ్యాడు. ఆమెను ధ్యానం చేస్తూ ధ్యాన సమాధిలో మునిగిపోయేవాడు. 'తోతాపురి' అనే యోగి ఆయన సమాధి స్థితిని సరి చేయడంతో రామకృష్ణుడు పరిపూర్ణుడయ్యాడు. తర్వాత..

1) దేవుడొక్కడే, అతడు సర్వాంతర్యామి 2) భగవంతుణ్ని తెలుసుకోవడమే జ్ఞానం 3) అన్ని మతాలు భగవంతుణ్ని చేరే మార్గాలను చూపుతాయి 4) మోక్ష సాధనకు కోర్కెలను విసర్జించాలి 5) మానవ సేవే మాధవసేవ అని బోధించాడు. తన బోధనలను వ్యాప్తం చేసే బాధ్యతను ప్రియ శిష్యుడైన స్వామి వివేకానందుడికి అప్పగించి 1886లో పరమపదించాడు.

**ప్రభావం:** భారతదేశ సంస్కృతిపై రామకృష్ణ పరమహంస ప్రభావం పరోక్షంగా ఉంది. ఆయన వివేకానందుణ్ని తీర్చిదిద్దాడు. వివేకానందుడు ప్రపంచానికి భారతదేశ గొప్పతనాన్ని చాటాడు. అతడి వల్ల ప్రపంచం భారతదేశ ఔన్నత్యాన్ని గ్రహించింది.



## స్వామి వివేకానంద (1863-1902)

19వ శతాబ్దం నాటి సంస్కర్తలందరూ దేశంలో హిందూ మత సంస్కరణకు పూనుకున్నారు. అయితే స్వామి వివేకానంద హిందూ మత ఔన్నత్యాన్ని, భారతీయ మత శాస్త్ర లోతులను ప్రపంచానికి చాటాడు. వివేకానందుడి అసలు పేరు సరేంద్రనాథ్ దత్తా. ఇతడు 1863లో కలకత్తాలో జన్మించాడు. మొదట బ్రహ్మసమాజం పట్ల ఇతడికి అభిమానం ఏర్పడింది. కానీ కుటుంబంలో వచ్చిన కొన్ని కల్లోలాల కారణంగా భగవంతుడిపై నమ్మకం పోయింది. ఆ సందర్భంలో రామకృష్ణ పరమహంస గురించి తెలుసుకున్నాడు. ఆయనను చూడటానికి వచ్చి 'నీవు భగవంతుణ్ని చూశావా? నాకు చూపిస్తావా? అని ప్రశ్నించాడు. రామకృష్ణుడు చూపిస్తానని తన బొటన వేలితో వివేకానందుణ్ని తాకాడు. దీంతో వివేకానందుడు అనిర్వచనీయమైన అనుభూతి పొందాడు. తర్వాత నాస్తిక భావాన్ని వదిలి రామకృష్ణుడికి శిష్యుడయ్యాడు. సన్యాసిగా, గొప్ప వేదాంతిగా మారాడు. వివేకానందుడు గొప్ప వక్త, మధుర గాయకుడు. రామకృష్ణుడి భావాలను ప్రచారం చేసేందుకు అమెరికాలోని చికాగోలో జరిగిన ప్రపంచ మతాల సదస్సుకు హాజరయ్యాడు. తన ఉపన్యాసంతో కొద్ది నిమిషాల్లోనే సభికులను ఆకట్టుకున్నాడు. సభికుల కోరికపై ఉపన్యాసాన్ని కొనసాగించి అద్వైత సిద్ధాంతాన్ని 5 గంటల పాటు వివరించాడు. భారతీయ ఆధ్యాత్మిక తత్వబోధనలను వారికి తెలియజేశాడు. రామకృష్ణుడి బోధనలు ప్రచారం చేయడానికి కలకత్తాలోని బేలూరు వద్ద మఠం నిర్మించాడు. అందులో రామకృష్ణుడి విగ్రహం ప్రతిష్ఠించి 'రామకృష్ణ' అనే సంస్థను స్థాపించాడు. ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. నేటికీ రామకృష్ణుడి బోధనలను ప్రచారం చేస్తూ సంఘ సేవలో పాలుపంచుకుంటోంది. నిర్వీర్యమవుతున్న భారత జాతిని మేల్కొలుపుతూ వివేకానందుడు అనేక బోధనలు చేశాడు.

### వివేకానందుడు ప్రచారం చేసిన సిద్ధాంతాలు

1) సర్వమతాల వేదాంతానికి మూలం హిందూ మతం.
2) హిందూ మతంలో జీవముంది. దాన్ని పునరుద్ధరించడమే మన కర్తవ్యం.
3) పాశ్చాత్యులను అనుసరించడం నాగరికత కాదు. అది దుర్బలుల లక్షణం. నీ సంస్కృతి గొప్పది. దానికి దూరం కావొద్దు.
4) నువ్వు నీ దేశానికి దూరం కావొద్దు.
5) మానవ సేవే మాధవసేవ. కాబట్టి సాటి మనుషులకు సేవ చేయి.
6) భారతదేశం నశిస్తే ప్రపంచంలో ఆధ్యాత్మిక తత్వం నశిస్తుంది.

ఇంకా దేశభక్తికి దృఢ దీక్ష అవసరమని బోధించాడు. ఆకలితో అల్లాడే సాటి భారతీయులను ఆదుకోండని దేశ ప్రజలను కోరాడు. ఇలా అభ్యర్థిస్తూ మైసూరు మహారాజుకు ఒక ఉత్తరం రాశాడు. హిందూ సంస్కృతి వ్యాప్తికి అహోరాత్రాలు కృషి చేసి 1902లో తన 39వ ఏట మరణించాడు.

## దివ్యజ్ఞాన సమాజం - అనిబిసెంట్

మేడమ్ బ్లావట్‌స్కీ, కల్నల్ ఆల్‌కాట్ 1875లో అమెరికాలో థియోసోఫికల్ సొసైటీని స్థాపించారు. ఐర్లాండ్‌కు చెందిన అనిబిసెంట్ ఈ సొసైటీ శాఖను 1893లో మన దేశంలో ప్రారంభించారు. ఈ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనిబిసెంట్ హిందూ మత గ్రంథాలన్నింటినీ సమగ్రంగా అధ్యయనం చేసి, హిందూ మత గొప్పదనాన్ని తెలుసుకున్నారు. హిందూ సంస్కృతిని కాపాడి ఆ మతాన్ని పునరుద్ధరించాలని నిశ్చయించుకున్నారు. దివ్యజ్ఞాన సమాజం సర్వసమాన సౌభ్రాతృత్వం, పరమత సహనం, సర్వమత సమానత్వాలను ప్రచారం చేసింది. కులవ్యవస్థను ఖండించి సంఘంలోని వెనుకబడిన జాతుల సంక్షేమానికి పాటు పడింది. భారతీయులకు విద్యాబుద్ధులు నేర్పడానికి అనిబిసెంట్ కాశీలో హిందూ కళాశాలను స్థాపించారు. కొద్ది కాలం తర్వాత మదన్‌మోహన్ మాలవ్య ఈ కళాశాలను హిందూ విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చేశారు.

### హోమ్ రూల్ లీగ్

అనిబిసెంట్ సంఘ సేవ చేయడమే కాకుండా భారత రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1916 సెప్టెంబర్‌లో మద్రాసులో 'హోమ్‌రూల్ లీగ్' ప్రారంభించారు. 27,000 మందితో దేశమంతా దీని శాఖలు ఏర్పడ్డాయి. వారి సహాయంతో ఆమె దేశమంతా హోమ్‌రూల్ ఉద్యమాన్ని నడిపారు. చాలా పట్టణాల్లో బహిరంగ సభల్లో ఉపన్యాసాలు ఇచ్చి దేశభక్తిని ప్రబోధించారు. ఆమె కృషి వల్ల దేశమంతటా జాతీయభావం బలపడింది. ఆమె విదేశీ వనిత అయినా భారతదేశాన్ని మతృభూమిగా భావించి గొప్ప సేవ చేశారు. 1917లో బ్రిటిష్ ప్రభుత్వం ఆమెను జైల్లో నిర్బంధించింది. అనిబిసెంట్ గొప్ప పండితురాలు. ఆమె తొలి పేరు మిస్ ఉడ్. ఐర్లాండ్‌లో చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి దివ్యజ్ఞాన సమాజ సభ్యురాలిగా భారత్‌కు వచ్చారు.

## ఈశ్వర చంద్ర విద్యాసాగర్

రాజా రామ్మోహన్‌రాయ్ తర్వాత హిందూ సమాజానికి అంతటి సేవ చేసిన మహనీయుడు ఈశ్వర చంద్ర విద్యాసాగర్. ఇతడి అసలు పేరు ఈశ్వర చంద్రుడు. హిందూ శాస్త్రాల్లో విద్యాసాగర్ అనే పట్టాను పొందడంతో విద్యాసాగర్ అని పేరుతో కలిసిపోయింది. ఈయన 1820లో బెంగాల్‌లో వీరశింఘ అనే గ్రామంలో జన్మించాడు. ధర్మ, వేదాంత, జ్యోతిష శాస్త్రాల్లో గొప్ప పండితుడు. ఉపాధ్యాయుడిగా జీవితం ప్రారంభించి విద్యాశాఖాధికారి అయ్యాడు. కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేశాడు. విద్యావ్యాప్తి కోసం విశేష కృషి చేశాడు. విద్యాశాఖాధికారిగా ఉన్న కాలంలో 40 పాఠశాలలను, కలకత్తాలో మెట్రోపాలిటన్ కాలేజీని స్థాపించాడు. స్త్రీ విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చాడు. ఈయన కృషి వల్ల చాలామంది బెంగాలీ స్త్రీలు విద్యావంతులయ్యారు. సత్పురుషుల చరిత్ర, బెంగాల్ చరిత్ర, సీతావనవాసం అనే గ్రంథాలను రచించాడు. సులభంగా సంస్కృతం నేర్చుకోవడానికి వీలుగా అనేక సంస్కృత పుస్తకాలు రాశాడు.

### సంఘ సంస్కరణలు

రాజా రామ్మోహన్‌రాయ్‌లా ఈశ్వరచంద్రుడు స్త్రీ జనోద్ధరణకు విశేష కృషి చేశాడు. బాల్యవివాహాలు, బహుభార్యత్వం, వరకట్న దురాచారాలను ఖండించాడు. వితంతు వివాహాలను చట్టబద్ధం చేయాలని ప్రచారం చేసి వితంతు వివేకం అనే గ్రంథాన్ని రాశాడు. తన కుమారుడికి వితంతువును ఇచ్చి వివాహం చేసి ఆదర్శప్రాయుడయ్యాడు. ఈయన కృషి వల్ల 1856లో డల్హౌసీ వితంతు పునర్వివాహ చట్టం చేశాడు. తన సంపాదనంతా సంఘ సంస్కరణలకు ఖర్చు చేశాడు. ఈశ్వరచంద్రుడు 1891లో మరణించాడు..

# ద్వీపకల్ప భారతదేశంలో ఎత్తయిన పర్వత శిఖరం?

**టెట్/డీఎస్సీ- ప్రత్యేకం**

**భూగోళశాస్త్రం**

**ద్వీపకల్ప ప్రాంతం.. భారతదేశ నైసర్గిక విభాగాల్లో అతి పెద్దది. పశ్చిమాన సహ్యాద్రి కొండలు, తూర్పున తూర్పు కనుమలు, ఉత్తరాన గంగా మైదానం, సరిహద్దులుగా ఉన్న ద్వీకల్ప ప్రాంతం.. దక్షిణాన కన్యాకుమారి వరకు విస్తరించి ఉంది. ఇది వివిధ పీఠభూములు, కొండలు, నదీలోయలతో కూడి ఉంది. ద్వీపకల్ప భారతదేశ ఉత్తర భాగాన్ని మధ్యమెట్టభూములుగా, దక్షిణ భాగాన్ని దక్కన్ పీఠభూమిగా వ్యవహరిస్తారు. మధ్య మెట్టభూముల ప్రాంతం.. మాళ్వా, బుందేల్‌ఖండ్, బాగేల్‌ఖండ్, ఛోటా నాగ్‌పూర్, మైకాల పీఠభూములు, వింధ్య, సాత్పూరా, అజంతా, బాలాఘాట్, చందేరి, క్రైమూరు, ఆరావళి మొదలైన కొండలతో కూడి ఉంది!!**

## ద్వీపకల్ప భారతదేశం - నైసర్గిక స్వరూపం

### దక్కన్ పీఠభూమి

మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ ల్లో దక్కన్ పీఠభూమి విస్తరించి ఉంది. దక్కన్ పీఠభూమిలో బసాల్ట్ రకానికి చెందిన లావాతో ఉన్న ప్రాంతాన్ని దక్కన్ నాపలు అంటారు. పశ్చిమ మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, పశ్చిమ తెలంగాణాల్లో దక్కన్ నాపలు విస్తరించి ఉన్నాయి. బసాల్టిక్ లావా ఘనీభవించి ఏర్పడ్డ అగ్నిపర్వత



శిలలు శిథిలమవడంతో దక్కన్ నాపల ప్రాంతంలో నల్లరేగడి నేలలు ఏర్పడ్డాయి.

### ఆరావళి పర్వత శ్రేణులు

ఇవి ద్వీపకల్ప పీఠభూమికి వాయవ్య సరిహద్దులో నైరుతి–ఈశాన్య దిశలో విస్తరించాయి. ఈ శ్రేణులు గుజరాత్‌లోని పాలంపూర్ నుంచి ఢిల్లీ వరకు వ్యాపించి ఉన్నాయి. ఆరావళి పర్వతాలు పురాతన ముడుత పర్వతాల కోవకు చెందుతాయి. ఇవి ప్రీ కాంబ్రియన్ భౌమ్యయుగంలో ఏర్పడ్డాయి. ఆ కాలంలో ఇవి ప్రస్తుత హిమాలయాల కంటే విశిష్టంగా ఉండేవని నిపుణుల అంచనా. తర్వాత ఇవి శిథిలమై.. ప్రస్తుతం అవశిష్ట పర్వతాలకు ఉదాహరణగా మిగిలాయి. వింధ్య–సాత్పూరా పర్వతశ్రేణుల మధ్య ఉన్న విదరణ లోయ (Rift valley) ద్వారా నర్మదా నది ప్రవహిస్తోంది. వింధ్య–సాత్పూరా పర్వతశ్రేణులు భ్రంశ/ఖండ పర్వతాలకు మంచి ఉదాహరణలు. వింధ్య పర్వతశ్రేణులను ఆనుకొని ఉన్న మాళ్వా పీఠభూమి గిరిపద పీఠభూములకు మంచి ఉదాహరణ. మైకాల పీఠభూమిలోని అమర్‌ఖంఠక్ శిఖర ప్రాంతం నుంచి నర్మదా నది ప్రవహిస్తోంది. పశ్చిమ తీరంలోని పశ్చిమ కనుమలు(సహ్యాద్రి కొండలు) మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళల్లో విస్తరించి ఉన్నాయి. కేరళలోని పాల్‌ఘాట్ కనుమను మినహాయిస్తే ఇవి దాదాపు అవిచ్ఛిన్నంగా విస్తరించి ఉన్నాయి.

### పశ్చిమ కనుమలు

కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో అన్నామలై, పళని, ఏలకుల కొండల రూపంలో పశ్చిమ కనుమలు వ్యాపించి ఉన్నాయి. పాల్‌ఘాట్ కనుమ వద్ద నీలగిరి కొండలు, పశ్చిమ–తూర్పు కనుమలను అనుసంధానిస్తున్నట్లుగా కనిపిస్తాయి. ఇవి శంఖు ఆకార శిఖరాలను పోలి ఉంటాయి. ఇవి పశ్చిమాన అరేబియా సముద్రం వైపు నిట్రవాలుగా ఉంటాయి. దక్కన్ పీఠభూమి వైపు మెట్లలా తిన్నని వాలులను కలిగి ఉంటాయి. వీటిని 'ట్రిపియన్ నైసర్గిక స్వరూపం'గా అభివర్ణిస్తారు.

### తూర్పు కనుమలు

మహారాష్ట్రలోని సహ్యాద్రి కొండల్లో ఉన్న సన్నని థాల్‌ఘాట్, భోర్‌ఘాట్ కనుమల ద్వారా ముంబై–పుణే, ముంబై–ఇండోర్ రైలు, రహదారి మార్గాలు నిర్మించారు. పశ్చిమ కనుమలతో పోలిస్తే తూర్పు కనుమల సగటు ఎత్తు తక్కువ. తూర్పు కనుమలు కూర్చొని ఉన్న ఏనుగుల ఆకారంలో కనిపిస్తాయి. విస్తారమైన వికోషీకరణం వల్ల వీటి శిఖర భాగాలు బోర్లించిన మూకుళ్ల మాదిరిగా ఉంటాయి. తూర్పు కనుమలు మహానది–కృష్ణానది డెల్టాల మధ్య మాత్రమే అవిచ్ఛిన్న పర్వత శ్రేణిగా వ్యాపించాయి. ఇవి ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా–గోదావరి డెల్టా ప్రాంతంలో సుమారు 150 కిలోమీటర్ల మేర దాదాపు అదృశ్యమవుతాయి. కృష్ణానది డెల్టాకు దక్షిణంగా నల్లమలై, ఎర్రమలై, వెలికొండ పర్వతాలుగా తూర్పు కనుమలు విస్తరించాయి.

నీలగిరి కొండలకు దక్షిణంగా దక్షిణ తమిళనాడులోని షెవరాయి, జావ్వో కొండలను తూర్పు కనుమల విస్తరణలుగా పరిగణిస్తారు. మేఘాలయలోని షిల్లాంగ్ పీఠభూమి ఒకప్పుడు ద్వీపకల్ప భారతదేశంలో భాగంగా ఉండేది. గారో– రాజ్‌మహల్ కొండల మధ్య భూఅవనతం జరగడంతో ఈ భాగం ద్వీపకల్ప భారత ప్రాంతం నుంచి విడిపోయి ఈశాన్య భారతదేశం వైపు వెళ్లింది. అందువల్ల షిల్లాంగ్ పీఠభూమిని ద్వీపకల్ప భారతదేశ అవుట్‌పోస్ట్ అంటారు. ద్వీపకల్ప భారతదేశ పీఠభూములుప్రపంచంలోనే అతి ప్రాచీనమైన శిలలు కలిగి ఉన్నాయి. ఆర్కియన్ (ప్రీ కాంబ్రియన్) భౌమ్య యుగానికి చెందిన శిలలు వీటి పునాదులు. వీటి వయసు దాదాపు 2500 మిలియన్ ఏళ్లకు పైనే. ద్వీపకల్ప పీఠభూముల శిలలు అతి కఠినమైన రూపాంతర, అగ్నిశిలల తరగతికి చెందినవి. ద్వీపకల్ప పీఠభూమి పటలం ఏ రకమైన భౌమ్య చలనాలకు గురికాకుండా సుస్థిరంగా ఉండటంతో ఇక్కడ భూకంప ప్రక్రియ జరగడం అరుదు..

## మాదిరి ప్రశ్నలు

1. ద్వీపకల్ప భారతదేశంలో ఎత్తయిన పర్వత శిఖరం?
ఎ) వావుల్‌మాలా బి) అనైముడి
సి) మహేంద్రగిరి డి) హరిశ్చంద్ర
2. దొడబెట్ట కింది ఏ పర్వతశ్రేణుల్లో ఎత్తయిన శిఖరం?
ఎ) తూర్పు కనుమలు బి) పళని కొండలు
సి) నీలగిరి కొండలు
డి) అన్నామలై కొండలు
3. రాంచీ పీఠభూమి ఏ నైసర్గిక స్వరూపంలో భాగం?
ఎ) మైకాల పీఠభూమి
బి) మాళ్వా పీఠభూమి
సి) బుందేల్‌ఖండ్ పీఠభూమి
డి) ఛోటానాగపూర్ పీఠభూమి
4. ఆరావళి పర్వతశ్రేణులు ఏయే నదీ లోయలను వేరు చేస్తున్నాయి?
ఎ) గంగా–సింధు బి) గంగా–యమున
సి) గంగా–చంబల్ డి) గంగా–సట్లెజ్
5. దక్కన్ నాపల ప్రాంతం ఏ తరగతికి చెందిన శిలలతో ఉంది?
ఎ) గ్రానైట్ బి) సున్నపురాయి
సి) బసాల్ట్ డి) ఇసుకరాయి
6. పచ్‌మాడి వేసవి విడిది కేంద్రం ఏ పర్వత శ్రేణుల్లో ఉంది?
ఎ) సాత్పురా బి) మహాదేవ
సి) వింధ్య డి) బాలాఘాట్
7. గోదావరి, కృష్ణా నదులు ఏ పర్వతాల్లో ఉద్భవిస్తున్నాయి?
ఎ) తూర్పు కనుమలు
బి) అజంతా కొండలు
సి) నీలగిరి కొండలు
డి) సహ్యాద్రి కొండలు
8. దక్కన్ పీఠభూమి ఏ దిశ వైపు వాలి ఉంది?
ఎ) తూర్పు–ఆగ్నేయ బి) ఉత్తర
సి) ఈశాన్య డి) తూర్పు–ఈశాన్య
9. కింది ఏ పర్వతశ్రేణులు భారతదేశాన్ని ఉత్తర దక్షిణాలుగా విభజిస్తాయి?
ఎ) వింధ్య పర్వతాలు
బి) సాత్పూరా పర్వతాలు
సి) మైకాల డి) అజంతా కొండలు
10. బస్తర్ పీఠభూమి ఏ రాష్ట్రంలో విస్తరించి ఉంది?
ఎ) ఒడిశా బి) మధ్యప్రదేశ్
సి) ఛత్తీస్‌గఢ్ డి) కర్ణాటక
11. ద్వీపకల్ప భారతదేశంలోని ఏ ప్రాంతంలో బ్యాడ్ ల్యాండ్ భూ దృశ్యం ఏర్పడింది?
ఎ) మాళ్వా పీఠభూమి
బి) బీగల్ ఖండ్ పీఠభూమి
సి) చంబల్ లోయ డి) సోన్ లోయ
12. ద్వీపకల్ప భారతదేశంలో తీవ్ర స్థాయిలో భూకంపాలు సంభవించే ప్రాంతం?
ఎ) మరత్వాడ బి) విదర్భా
సి) బుందేల్ ఖండ్ డి) కచ్
13. దక్కన్ నాపలు సుమారు ఎన్ని సంవత్సరాల క్రితం ఏర్పడ్డాయి?
ఎ) 100 బిలియన్ సంవత్సరాలు
బి) 150 బిలియన్ సంవత్సరాలు
సి) 200 బిలియన్ సంవత్సరాలు
డి) 250 బిలియన్ సంవత్సరాలు
14. షేన్ కొట్టా కనుమ ఏ పర్వత శ్రేణుల్లో ఉంది?
ఎ) తూర్పు కనుమలు
బి) పశ్చిమ కనుమలు
సి) బాలాఘాట్ పర్వత శ్రేణులు
డి) అజంతా కొండలు
15. ద్వీపకల్ప భారతదేశంలోకెల్లా నిట్రవాలులు కలిగిన పీఠభూమి?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) తెలంగాణ డి) అమరఖంఠక్
16. ఆంధ్రప్రదేశ్‌లో సుప్రసిద్ధ శ్రీశైలం పుణ్య క్షేత్రం ఏ కొండల్లో ఉంది?
ఎ) ఎర్రమలై బి) నల్లమలై
సి) శేషాచలం డి) వెలిగొండ
17. గురు శిఖర్ ఏ పర్వత శ్రేణుల్లో ఎత్తయిన శిఖరం?
ఎ) వింధ్య బి) సాత్పూరా
సి) ఆరావళి డి) తూర్పు కనుమలు
18. భారతదేశంలోని ఏ ప్రాంతంలో అతి పురాతన శిలలు లభ్యమవుతున్నాయి?
ఎ) హిమాలయాలు
బి) పూర్వాంచల్ కొండలు
సి) గంగా మైదానం
డి) ద్వీపకల్ప పీఠభూమి
19. మాళ్వా పీఠభూమి ఏ దిశగా వాలి ఉంది?
ఎ) ఉత్తర బి) దక్షిణ
సి) తూర్పు డి) పడమర
20. పెండ్రా పీఠభూముల్లో ఏ నది ఉద్భవిస్తోంది?
ఎ) చంబల్ బి) సోన్
సి) దామోదర డి) తపతి
21. సహ్యాద్రి కొండల్లో ఎత్తయిన పర్వత శిఖరం?
ఎ) అనైముడి బి) త్రయంబక్
సి) వావుల్ మలై డి) హరిశ్చంద్ర
22. రాజమహల్ కొండలు ఏ పీఠభూమిలో భాగం?
ఎ) ఛోటా నాగపూర్ బి) దక్కన్
సి) షిల్లాంగ్ డి) బస్తర్

### సమాధానాలు

1) బి; 2) సి; 3) డి; 4) ఎ;
5) సి; 6) డి; 7) డి; 8) ఎ;
9) ఎ; 10) సి; 11) సి; 12) డి;
13) ఎ; 14) బి; 15) ఎ; 16) బి;
17) సి; 18) డి; 19) ఎ; 20) బి;
21) సి; 22) ఎ.

# అష్ట సూత్ర పథకం నుంచి తెలంగాణ ఏర్పాటు దాకా..

**కాంగ్రెస్.. దేశంలోనే ప్రాచీనమైన రాజకీయ పార్టీ. పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతో ఆంధ్రరాష్ట్ర ఏర్పాటులో, ఆ తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాల పేరిట ఆంధ్రప్రదేశ్ రూపుదిద్దుకోవడంలో, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం పురుడు పోసుకోవడంలోనూ కాంగ్రెస్‌ది కీలకపాత్ర. రాష్ట్ర విభజన విషయంలో తొలుత ఊగిసలాట ధోరణిని అవలంభించినా.. ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చడానికే ఆ పార్టీ మొగ్గు చూపింది.**

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ ఉద్యమం

## ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో వివిధ రాజకీయ పార్టీల పాత్ర

### కాంగ్రెస్ పార్టీ

కాంగ్రెస్ పార్టీ 1885 డిసెంబర్ 28న ఆవిర్భవించింది. దేశంలోనే పురాతన పార్టీ అయిన కాంగ్రెస్ భారత్‌ను ఎక్కువ కాలం పాలించింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు సుమారు 38 ఏళ్లపాటు పరిపాలన సాగించారు.

- జవహర్‌లాల్ నెహ్రూ 16 సంవత్సరాల 286 రోజులు, ఇందిరా గాంధీ 15 సంవత్సరాల 350 రోజులు(రెండు పర్యాయాలు), రాజీవ్ గాంధీ 5 సంవత్సరాల 32 రోజులు ప్రధానిగా పనిచేశారు.
- కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. తెలంగాణను ఆంధ్ర రాష్ట్రంలో విలీనం చేసి 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌లోనూ సుమారు 42 ఏళ్లపాటు (1956-83, 1989-94, 2004-14) అధికారంలో ఉంది.
- 1971లో పీవీ నరసింహారావు ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. ఈయనే తెలంగాణకు చెందిన తొలి ముఖ్యమంత్రి. పీవీ తర్వాత మర్రి చెన్నారెడ్డి, టి.అంజయ్య ముఖ్యమంత్రులుగా పనిచేశారు. వీరెవరూ పూర్తి కాలం పదవిలో కొనసాగలేదు.

### ఉద్యమంలో కాంగ్రెస్ పాత్ర

- 1956-83 వరకు ఏపీ కాంగ్రెస్‌లో వైరివర్గాల ఆధిపత్యమే కొనసాగింది. 1969లో జరిగిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఆ ప్రాంత కాంగ్రెస్ నేతలు కీలక పాత్ర పోషించారు.
- ఉద్యమాన్ని శాంతింపజేసేందుకు 1969 ఏప్రిల్ 11న ఢిల్లీలో అష్టసూత్ర పథకాన్ని ప్రకటించారు. 1971లో చెన్నారెడ్డి అధ్యక్షత వహించిన తెలంగాణ ప్రజాసమితి పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో అద్భుత ఫలితాలు సాధించింది. తెలంగాణలోని 14 పార్లమెంట్ స్థానాల్లో పదింటిని టీపీఎస్ అభ్యర్థులు గెలుచుకున్నారు. కాంగ్రెస్ దారుణంగా ఓటమి పాలైంది.
- ముల్కీ నిబంధనలు చెల్లుబాటు అవుతాయని 1972 అక్టోబర్ 3న సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. దీంతో కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఆందోళనలు జరిగాయి. ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం ప్రారంభమైంది.

### కాంగ్రెస్ (ఐ) ఏర్పాటు

- ప్రత్యేక ఆంధ్ర ఏర్పాటు చేసే ప్రసక్తే లేదని 1972 నవంబర్ 27న ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటించారు. వెంటనే పంచసూత్ర పథకాన్ని విడుదల చేశారు. అత్యవసర పరిస్థితి విధించిన కాలంలో కాసు బ్రహ్మానందరెడ్డికి ఇందిరా గాంధీతో అభిప్రాయభేదాలు వచ్చాయి. పార్టీని చీల్చేందుకు ప్రయత్నించారు. ఇందిరా గాంధీ 1978 జనవరి 1న కాంగ్రెస్ (ఐ)ను స్థాపించారు.
- అదే సమయంలో కాసు బ్రహ్మానందరెడ్డి 'రెడ్డి కాంగ్రెస్'ను స్థాపించారు.
- 2000లో జి.చిన్నారెడ్డి నాయకత్వంలో 41 మంది ఎమ్మెల్యేలు తెలంగాణకు అనుకూలంగా సోనియా గాంధీకి వినతిపత్రం ఇచ్చారు.
- 2004 ఎన్నికల్లో కాంగ్రెస్, టీఆర్ఎస్, వామపక్ష పార్టీలు కలిసి పోటీ చేసి విజయం సాధించాయి. కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో తెలంగాణ అంశాన్ని చేర్చింది. కామన్ మినిమమ్ ప్రోగ్రాంలోనూ యూపీఏ ప్రభుత్వం ఈ అంశాన్ని పొందుపర్చింది.
- 2004 జూన్ 7న రాష్ట్రపతి ప్రసంగించారు. యూపీఏ ప్రభుత్వం ఆ ప్రసంగంలోనూ తెలంగాణ అంశాన్ని చేర్చింది. తెలంగాణపై విస్తృత అంగీకారం కోసం ప్రణబ్ ముఖర్జీ అధ్యక్షతన 2004 నవంబర్‌లో కేంద్రం ఒక ఉపసంఘాన్ని నియమించింది.
- ఉద్యమం తీవ్రం కావడంతో తెలంగాణ ఏర్పాటుపై అభిప్రాయాలు స్వీకరించడానికి వైఎస్ ప్రభుత్వం 2008లో రోశయ్య కమిటీని నియమించింది.
- 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగా బరిలో దిగింది. అధికారంలోకి వస్తే తెలంగాణ ఇస్తామని ఆ పార్టీ ప్రచారం చేసింది.
- ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 156 స్థానాల్లో విజయం సాధించింది. వైఎస్ రాజశేఖర రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి అయ్యారు.
- రచ్చబండ కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తూ 2009 సెప్టెంబర్ 2న నల్లమల అటవీ ప్రాంతంలోని పావురాల గుట్ట వద్ద హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్ మరణించారు.
- 2009 సెప్టెంబర్ 3న రోశయ్య ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.
- 2009 అక్టోబర్ 9న హైదరాబాద్ ఫ్రీజోన్ అని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ తీర్పుతో తెలంగాణవాదుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. 2009 అక్టోబర్ 13న రోశయ్య అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు.
- 2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ దీక్ష ప్రారంభించారు. తెలంగాణలో ఒక్కసారిగా ఆందోళనలు చెలరేగాయి. 2009 డిసెంబర్ 7న సచివాలయంలో రోశయ్య అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. సీపీఎం, ఎంఐఎం తప్ప ఈ సమావేశంలో పాల్గొన్న మిగిలిన పార్టీలన్నీ తెలంగాణకు మద్దతిచ్చాయి.

### అఖిలపక్ష సమావేశం

- 2009 డిసెంబర్ 9న రాత్రి 11.30 గంటలకు హోంమంత్రి చిదంబరం తెలంగాణపై ప్రకటన చేశారు. 'ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించి, అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెడతారు' అని చిదంబరం పేర్కొన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసిన తర్వాతే తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తామని డిసెంబర్ 23న మరో ప్రకటనలో పేర్కొన్నారు.
- రెండో ప్రకటనతో తెలంగాణలో ఆందోళనలు మొదలయ్యాయి.
- తెలంగాణకు మద్దతుగా కాంగ్రెస్ నేతలు రాజీనామా చేయకపోవడం పట్ల ఆగ్రహంతో ఉన్న విద్యార్థులు, జేఏసీ నేతలు 2010 ఫిబ్రవరి 14న మంత్రులు జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇళ్లపై దాడి చేశారు.




- కేంద్ర హోం మంత్రి ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణ తరపున ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆంధ్రా తరపున కావూరి సాంబశివరావు హాజరయ్యారు.

### శ్రీకృష్ణ కమిటీ

- 2010 ఫిబ్రవరి 3న జస్టిస్ శ్రీకృష్ణ కమిటీని నియమించారు. 2010 ఫిబ్రవరి 19న రాజకీయ జేఏసీ నుంచి కాంగ్రెస్ బయటకు వచ్చింది. రాష్ట్రంలో ఆందోళనల నేపథ్యంలో కేంద్రం రోశయ్యను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించింది. 2010 నవంబర్‌లో ఆయన స్థానంలో స్పీకర్ నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిని ముఖ్యమంత్రిగా నియమించింది.
- విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరుతూ తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు 2010 డిసెంబర్ 26న గన్‌పార్క్ వద్ద దీక్ష చేశారు. అదే నెల 30న శ్రీకృష్ణ కమిటీ తన నివేదికను కేంద్ర హోంశాఖకు సమర్పించింది.
- 2011 జనవరి 6న కేంద్ర ప్రభుత్వం శ్రీకృష్ణ కమిటీ నివేదికను బహిర్గతం చేసింది.
- శ్రీకృష్ణ కమిటీ సమైక్యాంధ్రకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చింది. దీంతో తెలంగాణలో ఆందోళనలు కొనసాగాయి. తెలంగాణ ఏర్పాటుపై ఆలస్యానికి నిరసనగా జూపల్లి కృష్ణారావు 2011 మార్చి 3న మంత్రి పదవికి రాజీనామా చేశారు.
- 2011 జూన్‌లో పీసీసీ అధ్యక్షుడిగా డి. శ్రీనివాస్ స్థానంలో బొత్స సత్యనారాయణను నియమించారు. ఈ ఘటనతో సీఎం, స్పీకర్, పీసీసీ అధ్యక్షుడి లాంటి మూడు కీలక పదవులు ఆంధ్రా ప్రాంతానికే దక్కాయి.
- 2011 అక్టోబర్ 1న నల్లగొండ జిల్లాకు చెందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి పదవికి రాజీనామా చేశారు.
- 2012 డిసెంబర్ 28న హోంమంత్రి సుశీల్ కుమార్ షిండే నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. 2013 జూన్ 30న హైదరాబాద్‌లో తెలంగాణ సాధన సభ పేరుతో కాంగ్రెస్ బహిరంగ సభ నిర్వహించింది.

### రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం

- 2013 జూలై 11న ఢిల్లీలో కాంగ్రెస్ కోర్ కమిటీ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో తెలంగాణపై చర్చ జరిగింది. 2013 జూలై 30న హైదరాబాద్‌తో కూడిన పది జిల్లాల తెలంగాణ ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) ప్రకటించింది. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని 2013 ఆగస్టు 5న చిదంబరం పార్లమెంటులో ప్రకటించారు. ఆగస్టు 6న ఆంటోని నేతృత్వంలో అంతర్గతంగా విభజన కమిటీ ఏర్పాటైంది. దిగ్విజయ్ సింగ్, వీరప్ప మొయిలీ, అహ్మద్ పటేల్ ఈ కమిటీలో సభ్యులు. 2013 అక్టోబర్ 8న ఎ.కె. ఆంటోనీ చైర్మన్‌గా కేంద్ర మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేశారు.
- 2013 డిసెంబర్ 5న 'తెలంగాణ ముసాయిదా బిల్లు 2013'ను కేంద్ర కేబినెట్ ఆమోదించింది. ఈ బిల్లు డిసెంబర్ 12న రాష్ట్రానికి చేరింది. డిసెంబర్ 15న బిల్లు ప్రతులను ఎమ్మెల్యేలకు అందజేశారు. తర్వాతి రోజు చర్చ ప్రారంభమైంది. 2014 జనవరి 22న ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు.
- సభలో 87 మంది ఎమ్మెల్యేలు మాట్లాడారు. మిగతా సభ్యులు తమ అభిప్రాయాలను రాతపూర్వకంగా తెలిపారు. దీనిపై చర్చ ముగిసిందంటూ 2014 జనవరి 30న స్పీకర్ ప్రకటించారు.
- పార్లమెంట్‌లో చర్చ సందర్భంగా ఫిబ్రవరి 9న ఆంధ్రాకు చెందిన కాంగ్రెస్ ఎంపీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. అవిశ్వాసానికి కారణమైన పదకొండు మంది ఎంపీలను ఫిబ్రవరి 11న కాంగ్రెస్ సస్పెండ్ చేసింది. ఫిబ్రవరి 14న కాంగ్రెస్ ఎంపీ లగడపాటి రాజగోపాలరెడ్డి లోక్‌సభలో పెప్పర్ స్ప్రేతో దాడిచేశారు.
- ఈ సందర్భంగా 16 మంది ఆంధ్రప్రదేశ్ ఎంపీలను స్పీకర్ మీరాకుమార్ లోక్‌సభ నుంచి సస్పెండ్ చేశారు. 2014 ఫిబ్రవరి 13న యూపీఏ ప్రభుత్వం రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది.
- 2014 ఫిబ్రవరి 18న తెలంగాణ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. ఫిబ్రవరి 20న యూపీఏ ప్రభుత్వం రాజ్యసభలో బిల్లు ప్రవేశపెట్టగా, ఆ రోజే బిల్లు ఆమోదం పొందింది. 2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి సంతకం చేశారు. మార్చి 2న కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది.
- జూన్ 2ను అపాయింటెడ్ డేగా కేంద్రం 2014 మార్చి 4న ప్రకటించింది.
- దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడింది.

### ఎంఐఎం

- హైదరాబాద్ కేంద్రంగా ఎంఐఎం రాజకీయ కార్యకలాపాలు నిర్వహిస్తోంది.
- ప్రస్తుత అసెంబ్లీలో ఈ పార్టీకి ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు.
- తెలంగాణ ఉద్యమానికి ఎంఐఎం దూరంగానే ఉంది.
- 2010 జనవరి 5న ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశానికి ఎంఐఎం అగ్రనేతలు అసదుద్దీన్ ఓవైసీ, అక్బరుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు.
- తెలంగాణ ఏర్పడితే మతతత్వ శక్తులు విజృంభిస్తాయనే భయాన్ని వారు వెలిబుచ్చారు.
- 2013 నవంబర్ 12, 13 తేదీల్లో రాష్ట్ర విభజనపై ఏర్పాటు చేసిన మంత్రుల బృందానికి ఎంఐఎం తన సూచనలు, సలహాలు అందజేసింది.
- 2014 జనవరి 20న ఎంఐఎం శాసనసభా పక్షనేత అక్బరుద్దీన్ ఓవైసీ విభజన బిల్లుపై అసెంబ్లీలో మాట్లాడారు. హైదరాబాద్ అభివృద్ధిలో కోస్తాంధ్ర పాత్ర ఏమీలేదని, నిజాం కాలం నుంచే హైదరాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని గణాంకాలతో సహా వివరించారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణకు మొగ్గు చూపారు..

# Another term for hyperlink is..

The Internet is a worldwide network of networks. It can be defined as a global network of over millions of smaller heterogeneous computer networks consists of a set of national, regional and private. The internet is the common language where by dissimilar computers with various operating systems, are able to communicate with each other using a standard set of protocols.

The Internet is the world's largest computer network, a distinction it has earned by virtue of being a "network of networks." The Internet is an outgrowth of a network (ARPANET) established roughly a quarter-century ago to meet the needs of researchers working in the defense industry in the United States and a few of their colleagues in other countries.

The ARPANET grew slowly, from a handful of computers in 1971 to more than 1000 in 1984. Working with the ARPANET researchers came to regard high-speed computer networks as an indispensable tool for academic research in all fields and in 1986 the US National Science Foundation established NSFNET to provide network connections to more research institutions and improve international network cooperation. In 1987, the Internet served more than 10,000 computers. By 1989 the network had grown to more than 100,000.



BANK EXAMS

COMPUTER AWARENESS

### Evolution of Internet

- The origin of Internet can be traced to a U.S. Department of Defense (DoD) organization called Advanced Research Projects Agency (ARPA).
- ARPA developed a four node packet switching network called ARPANET in 1969. The network was intended to support the military research on fault tolerant computer networks. DoD wanted to ensure a reliable data transfer in the event of a nuclear war, even if parts of the network has been destroyed.
- As the years pass by, the network grew in size and by 1[st] January 1983, the ARPANET no longer remained an experimental network but its control was passed over to Defense Communications Agency (DCA).
- The network then became available for the academic research, government employee and contractors.
- The world's fastest and most powerful computers were made available to an academic and scientific community.
- In 1990 the ARPANET was officially decommissioned.

**Some of the major networks contributing to the growth of the internet are as follows:**

- ARPANET
- USENET (User's network)
- CSNET (Computer science network)
- BITNET (Because it's time network)
- NSFNET (National science foundation network)
- WWW (World Wide Web)
- NREN (National research and education network)
- Intranet

It is said that the Internet is growing at a rate of 20% per month. The data speeds have gone up considerably, which makes the access even faster.

- The event which started as a military assistance program is now largely a private enterprise.

### Services on the Internet

The services that are available on the Internet can be classified into two categories:

- Communication services (electronic mail (e-mail))
- Information retrieval services (Web (pages with links and multimedia content of its Web sites))

### Applications of Internet

Traditionally the internet has the following applications.

1) E-mail 2) News
3) Remote login
4) File transfer
5) World wide web (www).

## MODEL QUESTIONS

1. A ______ is a named location on a disk where files are stored.
   1) Folder 2) Pod 3) Version
   4) Bag 5) None of the above
2. The ______ allows you to choose where to go and is located below the Standards Buttons toolbar.
   1) System menu
   2) Address bar 3) Menu bar
   4) Tool bar
   5) None of the above
3. A _____ is a set of computer instructions that carry out a task on the computer.
   1) Program 2) Database
   3) Memory file 4) Folder
   5) None of the above
4. An operating system version designed for home use is Microsoft Windows XP______
   1) Home Edition
   2) Media Center Edition
   3) Tablet PC Edition
   4) All of the above 5) None
5. A user-interface that is easy to use is considered to be______
   1) user-happy 2) user-simple
   3) user-friendly 4) Interface
   5) None of the above
6. When you press and release the secondary mouse button you are______
   1) Right-clicking
   2) Left-clicking
   3) Either 1 or 2
   4) All of the above
   5) Neither 1 nor 2
7. Another term for hyperlink is_______
   1) Link 2) Source
   3) Bar 4) All of the above
   5) None of the above
8. A graphical user interface displays_________
   1) Graphics 2) Text
   3) Both 1 and 2
   4) Neither 1 nor 2 5) None
9. The ______ program compresses larger files into a smaller file.
   1) Win Zip 2) Win Shrink
   3) Win Style 4) Win small
   5) None of the above
10. The efficient data structure to insert/delete a number in a stored set of numbers is _________.
    1) Queue 2) Linked list
    3) Doubly linked list
    4) Binary tree
    5) None of the above
11. Caps lock, Num-lock are known as _______.
    1) Modifier key 2) Toggle key
    3) Function key 4) Numeric key
    5) None of these
12. Which of the following memories must be refreshed many times per second?
    1) Static RAM
    2) Dynamic RAM 3) EPROM
    4) ROM 5) None of these
13. Anurag is a supercomputer developed in _____
    1) China 2) USA 3) India
    4) England 5) None of these
14. A result of a computer virus can not lead to_______
    1) Disk Crash
    2) Mother Board Crash
    3) Corruption of program
    4) Deletion of files
    5) None of these
15. Choose the correct way to indicate that a line in a C++ program is a comment line, that is/a line they will not be executed as an instruction.
    1) Begin the line with a # sign
    2) Begin the line with double slashes (/ /)
    3) Begin and end the line with double hyphens (-_-)
    4) Indent the line
    5) None of these
16. Programming language built into user programs such as Word and Excel are known as_____
    1) 4GLs 2) Macro languages
    3) Procedure-oriented languages
    4) Visual programming languages
    5) None of these
17. Firewalls are used to protect against _______.
    1) Unauthorized Attacks
    2) Virus Attacks
    3) Data Driven Attacks
    4) Fire Attacks
    5) All of these
18. System software is the set of programs that enables your computer's hardware devices and ______software to work together.
    1) Management 2) Processing
    3) Utility 4) Application
    5) None of these
19. RAM can be thought of as the ________ for the computer's processor.
    1) Factory 2) Operating room
    3) Waiting room
    4) Planning room
    5) None of these
20. The CPU and memory are located on the ________.
    1) Expansion board
    2) Motherboard
    3) Storage device
    4) Output device
    5) None of these
21. Word processing, spreadsheet and photo-editing are examples of ________.
    1) Application software
    2) System software
    3) Operating system software
    4) Platform software
    5) None of the above
22. To hyperlink on the web page through HTML language, _____ tag is used.
    1) <ahref> 2) <a> 3) <link>
    4) <hlink> 5) <href>
23. Drop cap option found in which menu?
    1) Insert 2) Format 3) Edit
    4) Tools 5) None of these
24. A half byte is known as_______.
    1) Data 2) Bit 3) Half byte
    4) Nibble 5) All of these
25. A piece of computer hardware that is physically placed between two devices each of which manages data in a different way is called_______.
    1) Modern 2) Interface
    3) Clue 4) Data bus
    5) All of these
26. ______ tags, when placed on an animal, can be used to record and track in a database all of the animals movements.
    1) POS 2) RFID 3) PPS
    4) GPS 5) None of these
27. Format for musical data communication between two devices such as computer and synthesizer is called_______.
    1) HTML 2) MP3 3) MPEG
    4) MIDI 5) None of these

**KEY**

1) 1 2) 2 3) 1 4) 1 5) 3
6) 1 7) 1 8) 3 9) 1 10) 3
11) 2 12) 2 13) 3 14) 2 15) 2
16) 4 17) 1 18) 4 19) 3 20) 2
21) 1 22) 1 23) 1 24) 4 25) 2
26) 2 27) 4

# యానకాన్ని అర్ధ ఘనంగా మార్చే పదార్థం ఏది?

టెట్ ప్రత్యేకం
సైన్స్

**జీవశాస్త్రం-ఆధునిక పోకడలు**

**ప్రజనన పద్ధతులు**

- నాలుగు నుంచి ఆరు తరాల లోపు సన్నిహిత జన్యు సంబంధం గల జీవుల మధ్య జరిగే సంపర్కమే 'అంతఃప్రజననం'.
- ఇది జనాభాకు చెందిన సరాసరిని మించి సన్నిహితతత్వాన్ని చూపే జీవుల మధ్య కలయిక అతి సన్నిహిత ప్రజననం, రేఖా ప్రజననం.
- రేఖా ప్రజననం కూడా అతి సన్నిహిత ప్రజననం కాని అదే తల్లిదండ్రుల సంతతికైతే ఇవి 50 శాతం సారూప్యతను ప్రదర్శిస్తాయి. ఇది సన్నిహిత జీవుల కలయికే కానీ అవి అతి సన్నిహిత ప్రజనన జీవులంత దగ్గర జీవులు కావు.
- ఇది పినతల్లి, పినతండ్రి లేదా మేనత్త, మేనమామల సంతతి మధ్య ప్రజననం. ఇవి 25 శాతం సారూప్యతను ప్రదర్శిస్తాయి.
- అంతఃప్రజననం సమయుగ్మతను పెంచుతుంది. దీనివల్ల లక్షణాలను గుర్తించవచ్చు.
- అంతఃప్రజననం వల్ల అంతఃప్రజనన మాంద్యం ఏర్పడుతుంది.
- సంబంధం లేని జీవుల మధ్య జరిపే సంపర్కమే బాహ్య ప్రజననం బాహ్య సంపర్కం/పర ప్రజననం/జాతి సంకరణం.
- బాహ్య సంపర్కం అనేది ఒకే ప్రజనితానికి చెందిన విభిన్న లక్షణాలుండే సంబంధం లేని శుద్ధ ప్రజనిత జీవుల మధ్య జరిగే సంపర్కం. సంతానంతర జీవిని బాహ్య సంపర్క ప్రజనితం అంటారు.
- పరప్రజననం అనేది వివిధ ప్రజనిత జీవుల మధ్య జరుగుతుంది. దీనివల్ల పరప్రజనితం ఏర్పడుతుంది. పరప్రజనాన్ని నిర్వచించడానికి రెండు, అంతకంటే ఎక్కువ గానీ శుద్ధ ప్రజనితాలు అవసరం.
- బాహ్య ప్రజననం వల్ల ఐచ్ఛిక లక్షణాన్ని ఆ లక్షణం లేని ప్రజనితంలోకి ప్రవేశపెట్టవచ్చు. ప్రవేశపెట్టిన లక్షణం నాణ్యతను 'గ్రేడింగ్ ఆఫ్' ద్వారా అధికం చేస్తారు.
- జాతి సంకరణ అనేది ఒక ప్రజాతికి చెందిన రెండు విభిన్న జీవుల మధ్య చేసే సంకరణం.
- మగ గాడిదను ఆడ గుర్రంతో సంపర్కం జరపగా కంచర గాడిద ఏర్పడుతుంది.
- మగ గుర్రాన్ని ఆడ గాడిదతో సంపర్కం జరపగా హెన్ని ఏర్పడుతుంది.
- కంచరగాడిద, హెన్నిలు వంధ్యత్వం చూపుతాయి.
- హెన్నీలు పని చేసే జంతువులుగా, కంచెరగాడిద కంటే తక్కువ స్థాయిలో ఉంటాయి.
- కృత్రిమ బీజావహం అనేది నియంత్రిత ప్రజనన ప్రక్రియ.
- MOET పద్ధతిలో FSH వంటి గొనడోట్రోఫిన్ హార్మోన్ ఉపయోగించి అనేక అండపుటికల పక్వాన్ని సూపర్ ఓవ్యులేషన్‌లను ప్రేరేపిస్తారు.
- సూపర్ ఓవ్యులేషన్ ప్రక్రియలో 6-8 ద్వితీయ ఊసైట్లు విడుదలవుతాయి.
- సూపర్ ఓవ్యులేషన్ ప్రదర్శించే ఆడ జీవిని, మంచి లక్షణాలున్న మగజీవితో సంపర్కం గావించడం లేదా కృత్రిమ బీజావాహం గావించాలి.
- ఫలదీకృత అండాలను 8-32 కణాల స్థితిలో, సరొగేట్ మదర్స్ (అద్దె తల్లులు) గర్భాశయాల్లో ప్రతిష్ఠాపన గావించాలి.

**హెటిరోసిస్**

- హైబ్రిడ్ పిల్లజీవులు మరింత శక్తిమంతంగా ఉండే విధానాన్ని సంకరతేజం అంటారు.
- వివిధ తెగల, ప్రజనితాల, ఒకే జాతికి చెందిన వివిధ రకాల, వివిధ జాతుల కలయిక వల్ల హైబ్రిడ్ జీవులు ఏర్పడతాయి.
- హైబ్రిడ్ సంతానంలో జనక జీవుల కంటే అధిక సంఖ్యలో బహిర్గత జన్యువులు, క్రోమోజోమ్‌లోని జన్యుస్థానాల్లో అమరి ఉంటాయి.

**సంతతి పరీక్ష**

- పశువుల్లో పాల దిగుబడి వంటి కొన్ని లక్షణాలు లింగ పరిమిత లక్షణాలుగా ఉంటాయి.
- వీటి లక్షణాల వ్యక్తీకరణ జన్యువుల సంఖ్యపై ఆధారితమవుతుంది.
- ఇలాంటి లక్షణాలకు కారణమైన జన్యువులు, స్త్రీ, పురుష జీవుల నుంచి అనువంశికంగా వస్తాయి.
- మగ జీవుల్లో ఈ లక్షణాల దృశ్యరూపక వ్యక్తీకరణ ద్వారా జనక జీవులను ఎన్నిక చేస్తారు.
- ఆడ సంతానం, తల్లి ఆవు కంటే ఎక్కువ పాలు ఇచ్చినట్లయితే, ఎక్కువ పాలిచ్చే కారక జన్యువులు, తల్లి ఆవు కంటే సంతానంలో ఎక్కువగా ఉంటాయని తెలుస్తుంది. ఈ జన్యువులు తల్లి, తండ్రి నుంచి అనువంశికత చెందుతాయి.

**క్లోనింగ్**

- డీఎన్ఏ పునఃసంయోజన సాంకేతికం ద్వారా గాని, పాలిమరైజ్ గొలుసు చర్య వల్ల ఒక ప్రత్యేకమైన జన్యువు అనేక ప్రతిరూపాలు ఏర్పడటాన్ని జీన్ క్లోనింగ్ అంటారు.
- ప్రత్యేకమైన కణ రకాలను తయారు చేసే ప్రక్రియను కణ క్లోనింగ్ అంటారు.
- ఒకే విధమైన జన్యు సంక్లిష్టాన్ని కలిగిన మొక్కలను, జంతువులను గానీ అనేక ప్రతిరూపాలుగా తయారు చేసే ప్రక్రియను జీవుల క్లోనింగ్ అంటారు.
- మొక్కల్లో మెరిస్టమాటిక్ కణాలు జంతువుల్లో సంయుక్తబీజం స్వయం ఉత్పత్తి శక్తిని కలిగి ఉంటాయి.
- ఇయాన్ విల్మట్ ఒక ప్రౌఢ గొర్రె నుంచి కేంద్రకం తొలగించబడిన అండకణాన్ని వేరు చేస్తారు.
- విద్యుత్ ప్రేరణ ద్వారా కేంద్రకరహిత అండకణాన్ని పొదుగు కణాన్ని కలిపి సంయుక్తబీజం వంటి కణాన్ని ఉత్పత్తి చేస్తారు.
- విద్యుత్ ప్రవాహ ప్రచోదనం ద్వారా సంధానించబడిన కణాన్ని విభజన చేసి బ్లాస్టోసిస్ట్ ఏర్పడుతుంది. ఈ బ్లాస్టోసిస్ట్‌ను వేరొక స్కాటిష్ బ్లాక్‌ఫేస్ మారుతల్లి, గర్భాశయంలో ప్రతిష్ఠాపన చేస్తారు.
- అలాంటి గొర్రె నుంచి జనించిన గొర్రెపిల్ల జన్యురూపేణా, దృశ్యరూపేణా జనక ఫిన్‌డార్సెట్ ఆడ గొర్రెను పోలి ఉంటుంది.



**జన్యు పరివర్తిత జంతువులు**

- ఆర్‌డీ పాల్‌మిట్టర్, ఆర్ఎల్ బ్రింటర్ కుందేలు, మానవుడిలో ఉండే పెరుగుదల హార్మోన్‌కు సంబంధించిన జన్యువును వేరుపరిచారు.
- ఈ జన్యువులోగల ప్రమోటర్‌కు అనుసంధానించారు.
- ఈ ప్రమోటర్ సంక్లిష్టాన్ని పీబీఆర్ 322 అనే వాహకానికి జతపరచగా పునఃసంయోజక డీఎన్ఏ ఏర్పడుతుంది. ఈ డీఎన్ఏను శోధన పాత్రలో ఉన్న ఎలుక సంయుక్తబీజంలో నిక్షిప్తం చేశారు. పిండాన్ని ఆడ ఎలుక గర్భాశయంలో ప్రతిస్థాపించారు. కొత్తగా ఏర్పడిన ఎలుక జన్యుపరివర్తన జీవి.
- జన్యుపరివర్తన జీవి తన స్వీయ జీనోమ్‌తో పాటు ఇతర జంతువుల జీనోమ్‌ను కలిగి ఉంటుంది.
- డీఎన్ఏను సంయుక్తబీజంలోకి, మైక్రో ఇంజెక్షన్లు, వైరస్ వాహకాలు లేదా నేరుగా విద్యుత్ లేదా కాల్షియం క్లోరైడ్ ద్రావణ ప్రేరేపితం ద్వారా చొప్పించవచ్చు.
- జన్యుపరివర్తన జంతువులను ఉపయోగించి ఐచ్ఛిక, అసమాన్య ప్రొటీన్లు పొందవచ్చు. దీన్నే మందుల ఫార్మింగ్ అంటారు.

**జన్యు చికిత్స**

- జన్యు చికిత్స అంటే జన్యువులను వ్యక్తి కణాలు, కణజాలాల్లోకి అనువంశిక వ్యాధులను నయం చేయడానికి ప్రవేశపెట్టడం.
- ప్రాథమిక సాంకేతిక పద్ధతి: వ్యాధిని కలిగించి ఉత్పరివర్తిత జన్యువుకు సాధారణ జన్యువును జీనోమ్‌లోకి ప్రవేశపెట్టడం.
- జన్యు చికిత్స రకాలు: ఈ చికిత్సా విధానంలో సాధారణ జన్యువులకు శుక్రకణాలు లేదా స్త్రీ బీజ కణాల్లో ప్రవేశపెడతారు. అప్పుడు ఈ జన్యుమార్పు అనువంశికం చెందగలుగుతుంది. ఈ రకమైన జన్యుచికిత్స శైశవ స్థాయిలోనే ఉండిపోతుంది.

**దేహకణ శ్రేణి చికిత్స:** ఈ చికిత్సా విధానంలో క్రియాత్మక జన్యువులను రోగి దేహ కణాల్లోకి ప్రవేశపెడతారు. ఈ విధానం వ్యాధి వచ్చిన వ్యక్తి దేహ కణాలకు చికిత్స చేసి వ్యాధి దృశ్యరూపాన్ని నయం చేయడానికి ఉపయోగిస్తారు. ఈ విధమైన జన్యు చికిత్సలో వచ్చిన మార్పులు అనువంశికమైనవి కావు.

**మొదటి క్లినికల్ జన్యు చికిత్స:** మొదటి జన్యు చికిత్స 1990లో అడినోసిన్ డి అమీనేజ్ (ఏడీఏ) లోపం గల నాలుగు సంవత్సరాల పాపకు చేశారు. ఈ ఎంజైమ్ రోగ నిరోధక వ్యవస్థ పని చేయడానికి ఎంతో కీలకమైంది.

- ఎముక మజ్జ మార్పిడి ద్వారా కొంతమంది పిల్లల్లో ఏడీఏ లోపాన్ని సరిచేయవచ్చు.
- జన్యు చికిత్స మొదటి దశలో రోగి రక్తంలోని లింఫోసైట్‌లలోకి దేహం బయట వర్ధనం చేస్తారు. క్రియాత్మక ఏడీఏకు సంబంధించిన డీఎన్ఏను రిట్రోవైరల్ వాహకాన్ని ఉపయోగించి లింఫోసైట్‌లలోకి ప్రవేశపెడతారు. వీటిని వర్ధనం చేసి తిరిగి ప్రవేశపెడతారు.

**వ్యాధులు, జన్యు చికిత్స:** శాస్త్రజ్ఞులు ఏక జన్యులోపాల వల్ల కలిగే వ్యాధులైన సిస్టిక్ ఫైబ్రోసిస్, అతిరక్తస్రావం, కండరాల క్షీణత, కొడవలి ఆకార కణ రక్తహీనత మొదలైన వాటిపై దృష్టి సారిస్తారు.

- ఈ వ్యాధిగ్రస్థుల కణాలలోకి జన్యువులను ప్రత్యక్షంగా ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు.
- ప్రస్తుతం జన్యుచికిత్సా అధ్యయనాలు క్యాన్సర్, జన్యు లోపాల వల్ల వచ్చే అనువంశిక వ్యాధులనుద్దేశించి జరుపుతున్నారు.
- ఇన్ని రకాల ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ జన్యు చికిత్సా జీవశాస్త్రం పురోభివృద్ధి సాధించలేదు.

**జన్యు పదార్థ బదిలీ:** జన్యు మార్పిడి చెందించిన డీఎన్ఏను నిజకేంద్రక కణంలోకి ట్రాన్స్‌ఫెక్షన్, ఎలక్ట్రోపొరేషన్ పద్ధతుల ద్వారా గానీ జీన్‌గన్ ద్వారా గానీ ప్రవేశపెట్టవచ్చు.

- బ్యాక్టీరియల్ ట్రాన్స్‌డక్షన్‌లాగే జన్యు పదార్థాన్ని కణాల్లోకి ప్రవేశపెట్టడానికి వైరల్ వాహకాలను వాడవచ్చు.
- వ్యాధిని కలుగజేసే జన్యువులను చైతన్య రహితం చేయడానికి జన్యునిశబ్దత సంశ్లేషిత ఆలిగోడీఆక్సి న్యూక్లియోసైడ్‌లను వాడుతున్నారు.

**కణజాల వర్ధనం**

**సారసంగ్రహం:** సూక్ష్మజీవ రహిత పరిస్థితుల్లో మొక్కలను పెంచడం 'పరస్థానిక వర్ధనం'.

- ప్రయోగశాలలో ఉపయోగకరమైన మొక్కల ఉత్పత్తి అధిక మొత్తంలో చేయడం 'సూక్ష్మవ్యాప్తి'.
- సంపూర్ణ మొక్కను ఏర్పరచగలిగే కణం అంతర్గత సామర్థ్యం 'టోటిపొటెన్సీ'.
- ఎఫ్‌సీ స్టీవార్డ్ మొదటిసారి క్యారట్ వేరు ద్వితీయ పోషక కణజాలం నుంచి టోటిపొటెన్సీ ద్వారా పూర్తి మొక్కలు ఏర్పడతాయని ప్రయోగాత్మకంగా నిరూపించాడు.
- మోర్గాన్ 'టోటిపొటెన్సీ' అనే పేరు పెట్టారు.
- సాధారణంగా ఉపయోగించే యానకం ఎంఎస్ యానకం. (మురషిగే, స్కూగ్ యానకం)
- యానకాన్ని అర్ధ ఘనంగా మార్చే పదార్థం-అగార్ (జున్నుగడ్డి)
- వృద్ధి నియంత్రకాలు లేని యానకం-కనీస యానకం
- కనీస యానకంలో కణం వృద్ధి 'కాలస్' స్థాయి వరకే వీలవుతుంది.
- యానకాన్ని సంపూర్ణ పోషక స్థాయికి తేవడానికి వృద్ధి నియంత్రకాలను, కొబ్బరి పాలను, ఈస్ట్‌ల సారాన్ని, మాల్ట్ నిష్కర్షకాన్ని, ఫలరసాలను కలుపుతారు.
- యానకంలో ఉండాల్సిన PH-5.6 నుంచి 6.0 మధ్య ఉంటుంది.
- దూది బిరడాలు ఉపయోగించడం వల్ల వాయు ప్రసరణ జరిగి కణజాలానికి అవసరమైన కార్బన్ డై ఆక్సైడ్, ఆక్సిజన్ అందుతాయి.
- ఆటోక్లేవ్ సాయంతో యానకాన్ని సూక్ష్మజీవ రహితం చేయవచ్చు.
- పూర్తి మొక్క లేదా అంగాలు వృద్ధి చెందడానికి వర్ధన యానకంలోకి ప్రవేశపెట్టే ఒక మొక్కలో ఏదైనా భాగాన్ని ఎక్స్‌ప్లాంట్ అంతర్నివేశనంగా ఉపయోగపడుతుంది.
- ఎక్స్‌ప్లాంట్‌ను సూక్ష్మజీవరహితం చేయడానికి ఉపయోగించే రసాయనం-సోడియం హైపోక్లోరైట్.
- విత్తనాల ఉపరితలాన్ని 0.1 శాతం మెర్క్యూరిక్ క్లోరైడ్‌తో సూక్ష్మ జీవరహితం చేస్తారు.
- ఎక్స్‌ప్లాంట్‌ను అసంక్రామిక విధానంలో అంతర్నివేశనం చేయడానికి లామినార్ ఎయిర్ ఫ్లో గదిని ఉపయోగిస్తారు.
- అవిభేదనంగా ఉన్న కణాల సమూహాన్ని కాలస్ అంటారు. కాలస్ నుంచి అంగాలు ఏర్పడటానికి వృద్ధి నియంత్రకాలు కావాలి.
- కాలస్ నుంచి వేళ్ల ఉత్పత్తిని ప్రేరేపించడానికి అధిక పరిమాణంలో ఆక్సిజన్‌ను, తక్కువ పరిమాణంలో సైటోకైనిన్‌ను ఉపయోగిస్తారు.
- కాలస్ నుంచి ప్రకాండ ఉత్పత్తిని ప్రేరేపించడానికి అధిక పరిమాణంలో సైటోకైనిన్‌ను, తక్కువ పరిమాణంలో ఆక్సిజన్‌లను ఉపయోగిస్తారు.

**ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..**

## విద్య, ఉద్యోగ సమాచారం

### టీజీఎస్ఆర్‌టీసీలో...

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ (టీజీఎస్ఆర్‌టీసీ)లోని వివిధ జోన్లలో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 198
- **పోస్టులు:** ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రెయినీ-84, మెకానికల్ సూపర్‌వైజర్ ట్రెయినీ-114 ఖాళీలు ఉన్నాయి.
- **వయస్సు:** 2025, జూలై 1 నాటికి 18-25 ఏండ్ల మధ్య ఉండాలి
- **అర్హతలు:** టీఎస్‌టీ పోస్టుకు డిగ్రీ ఉత్తీర్ణత, ఎంఎస్‌టీ పోస్టుకు ఆటోమొబైల్/మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా/డిగ్రీ ఉత్తీర్ణత
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 20
- **వెబ్‌సైట్:** https://www.tgprb.in

### కొచ్చిన్ షిప్‌యార్డ్‌లో..

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 132
- **పోస్టులు:** సీనియర్‌షిప్ డ్రాఫ్ట్స్‌మ్యాన్, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్, ల్యాబొరేటరీ అసిస్టెంట్, స్టోర్ కీపర్, అసిస్టెంట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 12
- **వెబ్‌సైట్:** https://cochinshipyard.in

### సీఎస్ఐఆర్‌లో...

సీఎస్ఐఆర్-సెంట్రల్ మెకానికల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 20
- **పోస్టులు:** టెక్నీషియన్
- **విభాగాలు:** ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, మెకానిక్, డిజిటల్ ఫొటోగ్రఫీ, ఎలక్ట్రానిక్స్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 21
- **వెబ్‌సైట్:** www.cmeri.res.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- పోటీ పరీక్షల ప్రత్యేకం: పాలిటీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# అమూర్త అంశాలు విద్యార్థికి ఏ అనుభవాలను కలిగిస్తాయి?

టెట్ ప్రత్యేకం
సైన్స్
మెథాడాలజీ బిట్స్

1. బోధనలో దృశ్య శ్రవణ పద్ధతులు అనే పుస్తకాన్ని 1964లో రాసిన అమెరికాకు చెందిన విద్యావేత్త?
   1) జాన్‌డ్యూయి 2) కిల్‌పాట్రిక్
   3) మన్రో 4) ఎడ్గర్ డేల్
2. ఎడ్గర్ డేల్ శంఖువులో పీఠభాగాన ఉండే అనుభవాలు?
   1) ప్రత్యక్ష 2) ప్రతినిధిత్వ
   3) పరోక్ష 4) ఏదీకాదు
3. ఎడ్గర్‌డేల్ శంఖువులో అగ్రభాగాన ఉండే అనుభవాలు?
   1) ప్రత్యక్ష 2) ప్రతినిధిత్వ
   3) పరోక్ష 4) ఏదీకాదు
4. డేల్ శంఖువులో అగ్రభాగం నుంచి ఆధారభాగం వచ్చే కొలదీ మూర్తత్వం?
   1) ప్రత్యక్ష 2) ప్రతినిధిత్వ
   3) పరోక్ష 4) ఏదీకాదు
5. డేల్ శంఖువులో అగ్రభాగం నుంచి ఆధార భాగం వచ్చే కొలదీ మూర్తత్వం?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) మారదు 4) చెప్పలేం
6. డేల్ శంఖువులో అగ్రభాగం నుంచి ఆధార భాగం వచ్చే కొలదీ అమూర్తత్వం?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) మారదు 4) చెప్పలేం
7. డేల్ శంఖువులో ఆధార భాగం నుంచి అగ్రభాగం వచ్చే కొలదీ మూర్తత్వం?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) మారదు 4) చెప్పలేం
8. డేల్ శంఖువులో ఆధార భాగం నుంచి అగ్రభాగం వచ్చే కొలదీ అమూర్తత్వం?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) మారదు 4) చెప్పలేం
9. డేల్ శంఖువులో ఉన్న బోధనోపకరణాలు కలిగించే అనుభవాల సంఖ్య?
   1) 9 2) 10
   3) 11 4) 8
10. డేల్ శంఖువులో 10-11 మెట్టు వరకు గల అనుభవాలు?
    1) ప్రత్యక్ష 2) ప్రాతినిధ్య
    3) పరోక్ష 4) ఏదీకాదు
11. డేల్ శంఖువులో 1-3 మెట్టు వరకు గల అనుభవాలు?
    1) ప్రత్యక్ష 2) ప్రాతినిధ్య
    3) పరోక్ష 4) ఏదీకాదు
12. డేల్ శంఖువులో 4-9 మెట్టు వరకు గల అనుభవాలు?
    1) ప్రత్యక్ష 2) ప్రాతినిధ్య
    3) పరోక్ష 4) ఏదీకాదు
13. వినడం ద్వారా ఎంత శాతం అంశాలు గుర్తుంచుకుంటాం?
    1) 30 శాతం 2) 20 శాతం
    3) 50 శాతం 4) 70 శాతం
14. చూడటం ద్వారా ఎంత శాతం గుర్తుంచుకుంటాం?
    1) 30 శాతం 2) 20 శాతం
    3) 50 శాతం 4) 70 శాతం
15. వింటూ, చూడటం ద్వారా ఎంత శాతం గుర్తుంటుంది?
    1) 30 శాతం 2) 20 శాతం
    3) 50 శాతం 4) 70 శాతం
16. చెప్పడం ద్వారా ఎంత శాతం గుర్తుంటుంది?
    1) 40 శాతం 2) 50 శాతం
    3) 70 శాతం 4) 90 శాతం
17. చేయడం, చెప్పడం ద్వారా ఎంత శాతం గుర్తుంటుంది?
    1) 40 శాతం 2) 50 శాతం
    3) 70 శాతం 4) 90 శాతం
18. ఎడ్గర్ డేల్ శంఖువులో పీఠభాగంలో అనుభవాలు?
    1) శబ్ద చిహ్నాలు
    2) కల్పిత అనుభవాలు
    3) ఎగ్జిబిట్స్
    4) ప్రత్యక్ష ప్రయోజనకర అనుభవాలు
19. మానవుని రక్తప్రసరణ విధానాన్ని చూపే వర్కింగ్ మోడల్ ఎడ్గర్ డేల్ శంఖువులో ఎక్కడ అమర్చవచ్చు?
    1) కింది భాగం 2) అగ్ర భాగం
    3) మధ్య భాగం
    4) కింది నుంచి రెండోది
20. విద్యార్థి కప్పను పరిచ్ఛేదనం చేయడం ద్వారా పొందే అనుభవాలు శంఖువులో ఏ భాగంలో అమర్చవచ్చు?
    1) ఆధార భాగం
    2) అగ్ర భాగం
    3) మధ్య భాగం
    4) అగ్రభాగం నుంచి రెండోది
21. శబ్ద చిహ్నాలను ఎడ్గర్ డేల్ తన శంఖువులో ఏ భాగంలో అమర్చాడు?
    1) ఆధార భాగం 2) అగ్ర భాగం
    3) మధ్య భాగం
    4) అగ్ర భాగం నుంచి రెండోది




22. ఎడ్గర్ డేల్ శంఖువులో మధ్య భాగంలో అమర్చిన అనుభవాలు?
    1) టెలివిజన్
    2) ఎగ్జిబిట్స్
    3) క్షేత్రపర్యటనలు
    4) ప్రదర్శనలు
23. వివిధ రకాల నేలలను సందర్శించడం, తేనె సంవర్ధనం చేసే ప్రదేశాన్ని సందర్శించడం వంటి అంశాలు ఎడ్గర్ డేల్ శంఖువులో కింది నుంచి ఎన్నో భాగంలో అమరుస్తారు?
    1) 5 2) 2 3) 3 4) 4
24. 10వ తరగతి విద్యార్థులు విటమిన్‌ల వేషం వేసి నాటకంలో పాల్గొన్నారు. దీన్ని ఎడ్గర్ డేల్ శంఖువులో కింది నుంచి ఎన్నో భాగంలో చూపించవచ్చు?
    1) 5 2) 2 3) 3 4) 4
25. రవి అనే విద్యార్థి రేడియోలో విందాం నేర్చుకుందాం అనే కార్యక్రమంలో 'మన ఆహారం' పాఠం విన్నాడు. దీన్ని ఎడ్గర్‌డేల్ అనుభవ శంఖువులో కింది నుంచి ఎన్నో భాగంలో చూపించవచ్చు?
    1) 8 2) 9 3) 10 4) 11
26. సురేశ్ అనే ఉపాధ్యాయుడు పదో తరగతి విద్యార్థులకు విటమిన్‌ల చార్టును ప్రదర్శించాడు. ఎడ్గర్ డేల్ అనుభవ శంఖువులో కింది నుంచి ఎన్నో భాగంలో చూపించవచ్చు?
    1) 8 2) 9 3) 10 4) 11
27. పవన్ అనే ఉపాధ్యాయుడు ఆరో తరగతి విద్యార్థులకు టెలీస్కూల్ కార్యక్రమాలను దూరదర్శన్‌లో చూపించాడు. ఈ అంశాన్ని ఎడ్గర్ డేల్ శంఖువులో ఆధార భాగం నుంచి ఎన్నో భాగంలో అమర్చవచ్చు?
    1) 6 2) 7 3) 8 4) 9
28. తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు 'జంతువులలో ప్రవర్తన' అనే పాఠాన్ని ఉపన్యాస పద్ధతిలో చెప్పాడు. విద్యార్థులు పొందిన అనుభవాన్ని ఎడ్గర్ డేల్ శంఖువులో ఏ భాగంలో అమర్చవచ్చు?
    1) ఆధార భాగం 2) మధ్య భాగం
    3) అగ్ర భాగం
    4) కింది నుంచి 8వ భాగం
29. ఉపాధ్యాయుడు జీవవైవిధ్యాన్ని చూపే చలనచిత్రాన్ని 8వ తరగతి విద్యార్థులకు ప్రదర్శించాడు. ఈ బోధనోపకరణాన్ని ఎడ్గర్ డేల్ శంఖువులో కింది నుంచి ఎన్నో భాగంలో అమర్చవచ్చు?
    1) 7 2) 8 3) 9 4) 6
30. ఎడ్గర్ డేల్ శంఖువు ఏ రెండింటి మధ్య సంబంధాన్ని తెలుపుతుంది?
    1) దృశ్యోపకరణాలకు, అభ్యసన శాతానికి
    2) అభ్యసన అనుభవాలకు, అభ్యసన శాతానికి
    3) దృశ్యోపకరణాలకు, అభ్యసన అనుభవాలకు
    4) దృశ్యోపకరణాలకు, ధారణ శాతానికి
31. విద్యార్థి గడ్డి చామంతి మొక్క కాండాన్ని పరిచ్ఛేదనం చేయడం ద్వారా పొందే అనుభవం?
    1) ప్రత్యక్ష 2) ప్రాతినిధ్య
    3) పరోక్ష 4) ఏదీకాదు
32. ఉపాధ్యాయుడు గడ్డి చామంతి మొక్క కాండాన్ని పరిచ్ఛేదన చేయగా విద్యార్థి మైక్రోస్కోపు ద్వారా కాండం అడ్డుకోతను చూసిన విద్యార్థి పొందే అనుభవం?
    1) ప్రత్యక్ష 2) ప్రాతినిధ్య
    3) పరోక్ష 4) ఏదీకాదు
33. అమూర్త అంశాలు విద్యార్థికి ఏ అనుభవాలను కలిగిస్తాయి?
    1) ప్రత్యక్ష 2) ప్రాతినిధ్య
    3) పరోక్ష 4) ఏదీకాదు
34. కాండం అడ్డుకోత భాగాలు అనే అంశాన్ని ఉపాధ్యాయుడు చెబితే విద్యార్థులు పొందే అనుభవం?
    1) ప్రత్యక్ష 2) ప్రాతినిధ్య
    3) పరోక్ష 4) ఏదీకాదు
35. గ్రాఫిక్ ఉపకరణాలను విద్యార్థి చూడటం ద్వారా పొందే అనుభవాలు?
    1) ప్రత్యక్ష 2) ప్రాతినిధ్య
    3) పరోక్ష 4) ఏదీకాదు
36. బహుళ ఇంద్రియ ఉపగమాన్ని పరిచయం చేసిన వ్యక్తి?
    1) కోబన్ 2) ఎడ్గర్‌డేల్
    3) గూడ్స్ 4) కార్టర్ వీ గుడ్
37. బహుళ ఇంద్రియ ఉపగమాన్ని సూచించిన వారిలో అగ్రగణ్యుడు?
    1) కోబన్ 2) గూడ్స్
    3) కార్టర్ వీ గుడ్ 4) బర్టన్
38. దృశ్యోపకరణాలకు, జ్ఞానేంద్రియాలకు, అభ్యసనానుభవాలకు గల సంబంధాన్ని గుర్తించినవారు?
    1) కోబన్ 2) గూడ్స్
    3) కార్టర్ వీ గుడ్ 4) బర్టన్
39. బహుళ ఇంద్రియ ఉపగమం అంటే?
    ఎ. ఒక జ్ఞానేంద్రియాన్ని ప్రేరేపించడానికి అనేక ఉపకరణాలను ఉపయోగించడం
    బి. అన్ని జ్ఞానేంద్రియాలను ప్రేరేపించడానికి వివిధ ఉపకరణాలు ఉపయోగించడం
    1) ఎ సరైనది 2) బి సరైనది
    3) ఎ, బి సరైనవి 4) ఎ, బి సరికాదు
40. ఏ జ్ఞానేంద్రియం ద్వారా ఎక్కువ శాతం అభ్యసనం జరుగుతుంది?
    1) కన్ను 2) ముక్కు
    3) చెవి 4) చర్మం
41. అభ్యసన శాతం తక్కువగా ఏ జ్ఞానేంద్రియం ద్వారా జరుగుతుంది?
    1) చెవి 2) ముక్కు
    3) చర్మం 4) నాలుక
42. ముక్కు ద్వారా జరిగే అభ్యసనం?
    1) 2.5 శాతం 2) 3 శాతం
    3) 3.5 శాతం 4) 1.5 శాతం
43. నాలుక ద్వారా జరిగే అభ్యసనం?
    1) 1 శాతం 2) 1.5 శాతం
    3) 2 శాతం 4) 3.5 శాతం
44. చర్మం ద్వారా జరిగే అభ్యసన శాతం?
    1) 1 2) 1.5
    3) 3. 5 4) 2
45. చెవి ద్వారా జరిగే అభ్యసన శాతం?
    1) 11 2) 83
    3) 1.5 4) 3.5
46. కన్ను ద్వారా జరిగే అభ్యసనం?
    1) 11 శాతం 2) 83 శాతం
    3) 1.5 శాతం 4) 3.5 శాతం
47. వినడం ద్వారా జరిగే అభ్యసనం?
    1) 10 శాతం 2) 20 శాతం
    3) 30 శాతం 4) 40 శాతం
48. చూడటం ద్వారా స్మృతి ఎంతశాతం ఉంటుంది?
    1) 10 శాతం 2) 20 శాతం
    3) 30 శాతం 4) 40 శాతం
49. చూసి, వినడం ద్వారా స్మృతి ఎంతశాతం ఉంటుంది?
    1) 20 శాతం 2) 30 శాతం
    3) 50 శాతం 4) 80 శాతం
50. చెప్పడం ద్వారా స్మృతి ఎంత శాతం ఉంటుంది?
    1) 50 శాతం 2) 70 శాతం
    3) 80 శాతం 4) 90 శాతం
51. చెప్పడం, చేయడం ద్వారా స్మృతి ఎంత శాతం ఉంటుంది?
    1) 50 శాతం 2) 70 శాతం
    3) 80 శాతం 4) 90 శాతం
52. అభ్యసనానికి వివిధ జ్ఞానేంద్రియాల ప్రత్యేకమైన విధికి గల సంబంధాన్ని తెలియజేసినవారు?
    1) కోబన్ 2) బర్టన్
    3) గూడ్స్ 4) కార్టర్ వీ గుడ్
53. బోధనోపకరణాలను నాలుగు రకాలుగా వర్గీకరించినది?
    1) ఎడ్గర్ డేల్ 2) కోబన్
    3) బర్టన్ 4) గూడ్స్
54. కింది వాటిలో దృశ్యోపకరణం?
    1) రేడియో 2) మెరుపు అట్ట
    3) క్షేత్ర పర్యటనలు 4) పైవన్నీ
55. దృశ్యోపకరణం కానిది?
    1) గ్రాఫ్‌లు
    2) తోలుబొమ్మలు
    3) ప్యానెల్ బోర్డ్
    4) శాస్త్రీయ సంఘాలు
56. శ్రవణోపకరణం ఏది?
    1) గ్రామఫోన్ 2) స్పెసిమన్స్
    3) మ్యూజియం 4) స్లైడ్
57. దృశ్య శ్రవణోపకరణం?
    1) గ్రామఫోన్
    2) శబ్ద ప్రసార సాధనం
    3) కంప్యూటర్
    4) ప్రయోగశాలలు
58. కృత్యోపకరణం?
    1) స్లైడ్ ప్రొజెక్టర్ 2) వీడియో
    3) కంప్యూటర్‌లు 4) బడితోట
59. కృత్యోపకరణం కానిది?
    1) నాటకీకరణం
    2) విజ్ఞాన శాస్త్ర సంఘాలు
    3) ఇంటరాక్టివ్ సీడీలు
    4) ప్రయోగశాలలు
60. గూడ్స్ అనే మహాశయుని ప్రకారం బోధనోపకరణాల వర్గీకరణ?
    1) ప్రక్షేపిత, అప్రక్షేపిత ఉపకరణాలు
    2) శ్రవణోపకరణాలు, దృశ్యోపకరణాలు, దృశ్య శ్రవణోపకరణాలు, కృత్యోపకరణాలు
    3) చిన్న మాధ్యమం, పెద్ద మాధ్యమం
    4) స్తబ్ద ఉపకరణాలు, గతిశీల ఉపకరణాలు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 1 | 3. 3 | 4. 2 |
| 5. 1 | 6. 2 | 7. 2 | 8. 1 |
| 9. 3 | 10. 3 | 11. 1 | 12. 2 |
| 13. 2 | 14. 1 | 15. 3 | 16. 3 |
| 17. 3 | 18. 4 | 19. 4 | 20. 1 |
| 21. 2 | 22. 2 | 23. 1 | 24 3 |
| 25. 2 | 26. 3 | 27. 2 | 28. 3 |
| 29. 2 | 30. 3 | 31. 1 | 32. 2 |
| 33. 3 | 34. 3 | 35. 3 | 36. 2 |
| 37. 1 | 38. 1 | 39. 2 | 40. 1 |
| 41. 4 | 42. 3 | 43. 1 | 44. 2 |
| 45. 1 | 46. 2 | 47. 2 | 48. 3 |
| 49. 3 | 50. 3 | 51. 4 | 52. 1 |
| 53. 4 | 54. 2 | 55. 4 | 56. 1 |
| 57. 3 | 58. 4 | 59. 3 | 60. 2 |

**ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..**

## దరఖాస్తు చేశారా?

- ఐసీడీఎస్ సత్యసాయి జిల్లాలో 69 అంగన్‌వాడీ వర్కర్ ఖాళీలు
చివరి తేదీ: 30-12-2025.

- ఐబీపీఎస్‌లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు
చివరి తేదీ: 28-12-2025.


## ప్రాక్టీస్ బిట్స్ — బయాలజీ

1. వెంట్రుకల అధ్యయనాన్ని ఏమంటారు?
1) ట్రైకాలజీ 2) బయాలజీ 3) అగ్రస్టాలజీ 4) 1, 3

2. కింది వాటిలో అతి చిన్న పుష్పం?
1) రఫ్లీషియా 2) ఉల్ఫియా 3) సికోయా 4) 1, 2

3. వాణిజ్యపరంగా విలువైన నారలు ఎందులో భాగం?
1) మృదు కణజాలం 2) స్థూలకోణ కణజాలం 3) దృఢ కణజాలం 4) సంక్లిష్ట కణజాలం

4. ఆర్కిడేసి కుటుంబ మొక్కల్లో బాష్పశీల తైలాలను ఉత్పత్తి చేసేవి?
1) ఆస్మోఫోరా 2) లాటిసిఫెరస్‌లు 3) మకరంద గ్రంథులు 4) స్రావక కుహరాలు

5. కీటకాహార మొక్కల్లో ఉండే ప్రోటియోలైటిక్‌లను ఉత్పత్తిచేసే కణజాలం?
1) పోషక కణజాలం 2) మృదు కణజాలం 3) సరళ కణజాలం 4) ప్రత్యేక కణజాలం

6. మొక్క శాఖీయభాగాల నుంచి ఏర్పడే వేరుకు ఉదా?
1) మోన్‌స్టెరా 2) మర్రి 3) టర్నిప్ 4) 1, 2

**సమాధానాలు**
1–1; 2–2; 3–3; 4–1; 5–4 6–4.



# కొన్ని ఎలుగుబంట్లు.. ఏనుగులైతే!

పండ్లు ఆరోగ్యానికి మంచివి. ఆపిల్ ఒక పండు. అంటే ఆపిల్ ఆరోగ్యానికి మంచిది. రెండు ప్రకటనల నుంచి ఒక కచ్చితమైన ముగింపును రాబట్టారు. ఇందులో మూడు భాగాలు ఉన్నాయి. అందుకే 'త్రిపాద'గా పేర్కొంటారు. మొదటిది ప్రధాన ప్రతిపాదన. దీనిలో సాధారణంగా ఒక సత్యం లేదా నియమం ఉంటుంది. రెండోది గౌణ ప్రతిపాదన. అందులో నిర్దిష్ట సందర్భాన్ని వివరిస్తారు. మూడోది ఆ రెండింటి నుంచి వచ్చే ఫలితం. అందుకే దానిని త్రిపాద తర్కం అంటారు. ఆంగ్లంలో శిలాజిజంగా వ్యవహరిస్తారు. రీజనింగ్‌లో భాగంగా పోటీ పరీక్షల్లో ఈ అధ్యాయం నుంచి ప్రశ్నలు అడుగుతున్నారు. తద్వారా అభ్యర్థుల నిర్ణయ సామర్థ్యాన్ని, విమర్శనాత్మక ఆలోచన తీరును అంచనా వేస్తారు. వెన్ చిత్రాలు, పలు రకాల ప్రకటనలు, వివిధ ముగింపులు తదితరాల గురించి తెలుసుకొని పట్టు పెంచుకుంటే వేగంగా సమాధానాలను కనుక్కోవచ్చు. రెండు ప్రతిపాదనల్లో ఏదో ఒకటే సత్యమయ్యే సందర్భాలపై కూడా ఇటీవల పరీక్షల్లో ఎక్కువగా ప్రశ్నలు వస్తున్నాయి. ఆ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రాక్టీస్ చేయాలి.




## త్రిపాద తర్కవాదం



సాధారణంగా ఈ ప్రశ్నల్లో భాగంగా రెండు ప్రకటనలు (ప్రవచనాలు), రెండు లేదా అంత కంటే ఎక్కువ నిర్ధారణలు ఇస్తారు. ప్రవచనాలు వాస్తవ విరుద్ధంగా ఉన్నప్పటికీ అవి నిజమే అనుకుని ఏ విధమైన నిర్ధారణకు వస్తామో కనుక్కోవాల్సి ఉంటుంది.

ప్రధానంగా ప్రవచనాలు నాలుగు రకాలు అవి:

i) అన్ని A లు B లు




iii) కొన్ని A లు B లు కాదు




ii) కొన్ని A లు B లు




iv) ఏ A కూడా B కాదు




ఈ ప్రశ్నల్లో రెండు ప్రవచనాలు, వాటి కింద రెండు నిర్ధారణలు ఇస్తారు. ప్రవచనాలు వాస్తవ విరుద్ధంగా ఉన్నప్పటికీ వాటిని పూర్తిగా నిజమని భావించి, నిర్ధారణలను గమనించి సరైన నిర్ణయం/నిర్ణయాలను ప్రవచనాల ఆధారంగా తర్కబద్ధంగా గుర్తించాలి. జవాబులను కింది ఆప్షన్ల ప్రకారం ఎంపిక చేసుకోవాలి.

1) నిర్ధారణ I మాత్రమే సరైంది అయితే 2) నిర్ధారణ II మాత్రమే సరైంది అయితే
3) నిర్ధారణ I, II లు సరైనవి అయితే 4) నిర్ధారణ I, II లు సరైనవి కాకపోతే

### మాదిరి ప్రశ్నలు

**1** ప్రవచనాలు:
ఎ) అన్ని బస్సులు కార్లు.
బి) అన్ని కార్లు ట్రక్కులు.
నిర్ధారణలు:
I. అన్ని ట్రక్కులు బస్సులు.
II. అన్ని బస్సులు ట్రక్కులు.

**వివరణ:** అన్ని బస్సులు కార్లు




అన్ని కార్లు ట్రక్కులు




ఇచ్చిన రెండు ప్రవచనాల నుంచి...




అన్ని బస్సులు.. ట్రక్కులు అనే నిర్ధారణ సరైంది. **జ: 2**

**2** ప్రవచనాలు: ఎ) కొన్ని కుక్కలు పిల్లులు.
బి) అన్ని పిల్లులు ఎలుకలు.
నిర్ధారణలు: I. కొన్ని పిల్లులు కుక్కలు.
II. అన్ని ఎలుకలు కుక్కలు.

**వివరణ:** ఎ, బి ప్రవచనాల నుంచి...




నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని పిల్లులు కుక్కలు అవుతాయి. **జ: 1**

**3** ప్రవచనాలు:
ఎ) కొన్ని ఏనుగులు ఎలుగుబంట్లు
బి) అన్ని ఎలుగుబంట్లు పక్షులు
నిర్ధారణలు:
I. కొన్ని ఎలుగుబంట్లు ఏనుగులు
II. కొన్ని ఏనుగులు పక్షులు

**వివరణ:** ఎ, బి ప్రవచనాల నుంచి...




నిర్ధారణలు I, II ల నుంచి రెండూ సరైనవే. **జ: 3**

**4** ప్రవచనాలు:
ఎ) అన్ని బల్లలు కుర్చీలు.
బి) కొన్ని కుర్చీలు పీటలు.
నిర్ధారణలు:
I. కొన్ని పీటలు కుర్చీలు.
II. ఏ బల్ల పీట కాదు.

**వివరణ:** ప్రవచనాలు ఎ, బి ల నుంచి...






నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని పీటలు, కుర్చీలు అవుతాయి. **జ: 1**

**5** ప్రవచనాలు:
ఎ) అన్ని కిటికీలు తలుపులు.
బి) ఏ తలుపు గోడ కాదు.
నిర్ధారణలు:
I. కొన్ని కిటికీలు గోడలు.
II. ఏ గోడ తలుపు కాదు.

**వివరణ:** ప్రవపచనాలు ఎ, బి ల నుంచి....






నిర్ధారణలు I, II ల నుంచి ఏ గోడ కూడా తలుపు కాదు. **జ: 2**

**6** ప్రవచనాలు:
ఎ) కొన్ని ఆవులు కాకులు.
బి) కొన్ని కాకులు ఏనుగులు.
నిర్ధారణలు:
I. కొన్ని కాకులు ఏనుగులు.
II. అన్ని కాకులు ఏనుగులు.

**వివరణ:** ప్రవచనాలు ఎ, బి ల నుంచి...




నిర్ధారణలు I, II ల నుంచి కొన్ని కాకులు ఏనుగులు అవుతాయి.
**జ: I**




రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి


## జూనియర్ ఇంటర్ గణిత శాస్త్రం — సంబంధాలు, ప్రమేయాలు



**ఒక మార్కు**

1. $\left(2x+1, \frac{y}{2}\right) = (3, 3)$ అయితే x, y ల యొక్క విలువలు...
1) 1, 6 2) 2, 2 3) 3, 3 4) 7, $\frac{3}{2}$
జ: 1

2. $A = \{1, 2, 3\}, B = \{a, b\}$ అయితే $A \times B$ = ........
1) {(1, a) (2, b) (3, a)}
2) {(a, 1) (b, 2) (a, 3) (b, 3)}
3) {(1, a) (1, b) (2, a) (2, b) (3, a) (3, b)}
4) {(1, a) (1, b) (2, b) (3, b)}
జ: 3

3. ఒక సంబంధాన్ని కింది ఏ విధంగా తెలపవచ్చు?
1) రోస్టర్ పద్ధతి 2) సెట్ బిల్డర్ పద్ధతి
3) ఒక బాణ పటం 4) పై మూడు రూపాల్లో
జ: 4

**ఫైనల్ పరీక్షలు 2026 — ముఖ్యమైన ప్రశ్నలు - జవాబులు**

4. $f(x) = \frac{|x|}{x}$ అయితే f(0) = ......
1) 1 2) –1 3) నిర్వచించలేం 4) 0
జ: 3

5. $\frac{1}{\sqrt{x^2-25}}$ ప్రమేయానికి ప్రదేశం.
1) $(-\infty, -5) \cup (5, \infty)$ 2) $(-\infty, -5] \cup [5, \infty)$
3) $(-\infty, -5] \cup (5, \infty)$ 4) $(-\infty, -5) \cup [5, \infty)$
జ: 1

6. $\sqrt{|x| - x}$ ప్రమేయానికి ప్రదేశం.
1) R 2) $[0, \infty)$ 3) $(-\infty, 0]$ 4) Z
జ: 1

**2 మార్కులు**

1. $\left(\frac{x}{3}+1, y-\frac{2}{3}\right) = \left(\frac{5}{3}, \frac{1}{3}\right)$ అయితే x, y విలువలను కనుక్కోండి?

జ: $\frac{x}{3}+1 = \frac{5}{3}, y - \frac{2}{3} = \frac{1}{3}$

$\frac{x}{3} = \frac{5}{3} - 1, y = \frac{1}{3} + \frac{2}{3}$

$\frac{x}{3} = \frac{2}{3}, y = \frac{3}{3}$

x = 2, y = 1

మరికొన్ని ప్రశ్నలు-జవాబులు




రచయిత: యు.ప్రసన్నకుమార్


## ముఖ్యాంశాలు



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పోర్చుగల్ పర్యటనలో భాగంగా రాజధాని లిస్బన్ నగర మేయర్ నుంచి ప్రతిష్ఠాత్మక 'సిటీ కీ ఆఫ్ ఆనర్'ను అందుకున్నారు.

# అంతరిక్ష యానం.. క్వాంటమ్ గ్రామం!

దేశంలో వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు, జవాబుదారీతనాన్ని పెంచేందుకు రూపొందించిన తాజా వక్ఫ్ చట్టం గత ఏప్రిల్‌లో అమల్లోకి వచ్చింది. ఆత్మనిర్భర్ పథకాల ఫలితాన్ని చాటే రీతిలో తొలిసారి మొబైల్ ఎగుమతుల విలువ రెండు లక్షల కోట్ల రూపాయలు దాటింది. వరంగల్ ప్రాంతంలో పండించే చపాటా మిరపకు జీఐ ట్యాగ్ వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారుల కోటాను రెండు నుంచి మూడు శాతానికి పెంచారు. ఆస్కార్ పురస్కారాల్లో 'స్టంట్ డిజైన్' అనే కొత్త విభాగాన్ని చేర్చారు. డీఆర్‌డీఓ తయారు చేసిన దీర్ఘశ్రేణి గ్లైడ్ బాంబు పరీక్ష విజయవంతమైంది. భిన్న రంగాలకు చెందిన ఆరుగురు మహిళల అంతరిక్షయానం వార్తల్లో నిలిచింది. భూమికి సుదూరంగా ఉన్న ఒక గ్రహంలో జీవం ఉనికిని బ్రిటన్ శాస్త్రవేత్తలు కనిపెట్టారు. దేశంలోనే తొలి క్వాంటమ్ గ్రామాన్ని ఏపీ రాజధానిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పోప్ ఫ్రాన్సిస్, ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్, రాజయోగిని దాదీ రతన్ మోహిని, ప్రముఖ నటుడు మనోజ్ కుమార్, వనజీవి రామయ్య తదితర ప్రముఖులు మరణించారు. ఈ ఏడాదిలో ఏప్రిల్‌లో చోటుచేసుకున్న ఇలాంటి ప్రధాన ఘటనలు, పరిణామాలు, వార్తల్లో నిలిచిన వ్యక్తుల వివరాలను అభ్యర్థులు పోటీ పరీక్షార్థుల కోణంలో మరోసారి చదువుకోవాలి.




- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) 90వ వార్షికోత్సవాన్ని ఏప్రిల్ 1న ఘనంగా నిర్వహించారు. (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం 1934 ప్రకారం 1935, ఏప్రిల్ 1న ఆర్‌బీఐ ఏర్పాటైంది)
- భారత్ - అమెరికా సంయుక్తంగా నిర్వహిస్తున్న 'టైగర్ ట్రయంఫ్ - 2025' సముద్ర విన్యాసాలు ఏప్రిల్ 1న విశాఖపట్నంలో 'ఐఎన్ఎస్ జలాశ్వ' నౌకపై ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 1 నుంచి 7 వరకు హార్బర్ ఫేజ్, ఏప్రిల్ 8 నుంచి 13 వరకు 'సీఫేజ్' విన్యాసాలు నిర్వహించారు. ముగింపు వేడుకలు ఏప్రిల్ 13న కాకినాడ తీరాన అమెరికా నౌక యూఎస్ఎస్ - కాంస్టాక్‌పై జరిగాయి.
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలను విమర్శిస్తూ డెమోక్రాట్ సెనేటర్ కోరీ బుకర్ 25 గంటల పాటు ప్రసంగించి వార్తల్లో నిలిచారు. సెనేట్ చరిత్రలోనే సుదీర్ఘ ప్రసంగం చేసిన సభ్యుడిగా రికార్డు సాధించారు.
- గోల్డ్ మెర్క్యూరీ ఇంటర్నేషనల్ సంస్థ టిబెటన్ ఆధ్యాత్మిక గురువు దలైలామాకు శాంతి, సుస్థిరతకు గోల్డ్ మెర్క్యూరీ అవార్డు ప్రదానం చేసింది.
- తంజావూరులోని కుంభకోణం తమలపాకు, కన్యాకుమారిలోని తోవలై పూలదండకు భారత ప్రభుత్వం భౌగోళిక సూచిక (జీఐ) ట్యాగ్‌లు మంజూరు చేసింది.
- తెలంగాణలోని వరంగల్ ప్రాంతంలో పండే చపాటా మిరపకాయ(టమాటో మిరపకాయ)కు జీఐ ట్యాగ్ వచ్చింది.
- ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడిగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ సయ్యద్ మొహిసిన్ నఖ్వీ బాధ్యతలు స్వీకరించారు.
- దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను పదవి నుంచి తొలగిస్తున్నట్లు ఆ దేశ రాజ్యాంగ న్యాయస్థానం ఏప్రిల్ 4న తీర్పు ఇచ్చింది.
- ఏప్రిల్ 4న టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ 50 వసంతాలు పూర్తి చేసుకుంది. ఈ సంస్థను 1975, ఏప్రిల్ 4న బిల్‌గేట్స్, పాల్ అలెన్‌లు స్థాపించారు.
- ప్రధాని నరేంద్ర మోదీ బ్యాంకాక్‌లో జరిగిన బిమ్‌స్టెక్ సదస్సులో ఏప్రిల్ 5న పాల్గొన్నారు. అనంతరం శ్రీలంక పర్యటనకు వెళ్లారు. శ్రీలంక అత్యున్నత పురస్కారం 'మిత్రవిభూషణ'ను మోదీకి శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకే ప్రదానం చేశారు. ఇరు దేశాల మధ్య ఏడు ఒప్పందాలు కుదిరాయి.
- ఏప్రిల్ 8 నుంచి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అంతకుముందు వక్ఫ్ (సవరణ) బిల్లు 2025కు, ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహరణ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏప్రిల్ 5న ఆమోదం తెలిపారు.
- ప్రముఖ హిందీ నటుడు, దర్శకుడు మనోజ్ కుమార్ (87) ఏప్రిల్ 4న ముంబయిలో మరణించారు. దేశభక్తి చిత్రాలకు చిరునామాగా నిలిచి 'భరత్ కుమార్'గా ప్రసిద్ధిగాంచారు. పద్మశ్రీ, దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాలు అందుకున్నారు.
- ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయ అధిపతి 'రాజయోగిని' దాదీ రతన్ మోహిని (101) ఏప్రిల్ 8న అహ్మదాబాద్‌లో మరణించారు.
- 2024-25 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి మొబైల్ ఫోన్ ఎగుమతులు రూ.2 లక్షల కోట్లను అధిగమించినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.
- ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా, జలవనరుల శాఖ మంత్రి ఉపాధ్యక్షుడిగా ఆంధ్రప్రదేశ్‌లో జలహారతి కార్పొరేషన్ ఏర్పాటైంది. వరద జలాల సద్వినియోగానికి దీన్ని ప్రభుత్వ ఎంటర్‌ప్రైజెస్‌గా పేర్కొన్నారు.



ప్రఖ్యాత ఒడిశా సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్ 'ది ఫ్రెడ్ డారింగ్టన్ బ్రిటిష్ శాండ్ ఆర్ట్ మాస్టర్ అవార్డు - 2025' గెలుచుకుని ఈ పురస్కారం పొందిన తొలి భారతీయుడిగా ఘనత సాధించారు.

- ఆంధ్రప్రదేశ్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో 1,17,880 హెక్టార్ల విస్తీర్ణంలో బిందు, తుంపర్ల సేద్యం అమలు చేసి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది.
- ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (పీఎంకేఎస్‌వై) పథకం కింద మోడరైజేషన్ ఆఫ్ కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అండ్ వాటర్ మేనేజ్‌మెంట్(ఎం-సీఏడీడబ్ల్యూఎం) అనే కొత్త ఉప పథకాన్ని కేంద్రం ఆమోదించింది.
- 2025-2027 కాలానికి ఐక్యరాజ్య సమితి ఇంటర్ గవర్నమెంటల్ వర్కింగ్ గ్రూప్ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్ ఆన్ ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ ఆఫ్ అకౌంటింగ్ అండ్ రిపోర్ట్ (ఐఎస్ఏఆర్)కు భారత్ ఎన్నికైంది.
- ఆస్కార్ పురస్కారాల్లో కొత్తగా 'అచీవ్‌మెంట్ ఇన్ స్టంట్ డిజైన్' అనే కేటగిరీని ప్రవేశపెడుతున్నట్లు అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ సైన్సెస్ సంస్థ ప్రకటించింది. 2027లో విడుదలయ్యే చిత్రాలకు ఈ పురస్కారం లభిస్తుంది.
- దీర్ఘశ్రేణి గ్లైడ్ బాంబు 'గౌరవ్'ను విజయవంతంగా పరీక్షించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. వెయ్యి కిలోల తరగతికి చెందిన ఈ అస్త్రాన్ని డీఆర్‌డీఓ దేశీయ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసింది. సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధవిమానం నుంచి దీన్ని జారవిడవగా, నిర్దేశిత 100 కిలోమీటర్ల పరిధిని అత్యంత కచ్చితత్వంతో సాధించింది.
- స్కైట్రాక్స్ వరల్డ్ ఎయిర్‌పోర్ట్స్ అవార్డు - 2025లో సింగపూర్‌లోని చాంగి విమానాశ్రయం ఉత్తమ విమానాశ్రయంగా (13వ సారి) నిలిచింది.
- అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ)తో కంట్రీ పార్ట్‌నర్‌షిప్ ఫ్రేమ్‌వర్క్ (సీపీఎఫ్) పై సంతకం చేసిన మొదటి ఆఫ్రికన్ దేశంగా, ప్రపంచవ్యాప్తంగా నాలుగో దేశంగా మారిషస్ అవతరించింది. బంగ్లాదేశ్, భూటాన్, క్యూబా ఇప్పటికే ఐఎస్ఏతో సీపీఎఫ్‌పై సంతకాలు చేశాయి.
- ఐపీఎల్ చరిత్రలో మొత్తం 1000 బౌండరీలు (ఫోర్లు + సిక్సర్లు) సాధించిన తొలి ఆటగాడిగా విరాట్ కోహ్లీ ఘనత సాధించాడు.
- పద్మశ్రీ అవార్డు గ్రహీత, వనజీవిగా పేరుగాంచిన దరిపల్లి రామయ్య (87) ఖమ్మం జిల్లా, రెడ్డిపల్లి గ్రామంలో ఏప్రిల్ 12న మరణించారు.
- ఒలింపిక్ రజత పతక విజేత సాయిఖోమ్ మీరాబాయి చాను ఇండియన్ వెయిట్‌లిఫ్టింగ్ ఫెడరేషన్(ఐడబ్ల్యూఎఫ్) అథ్లెట్స్ కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు.



ప్రపంచ బాక్సింగ్‌కప్‌లో స్వర్ణం సాధించిన తొలి భారతీయుడిగా హితేష్ గులియా చరిత్ర సృష్టించాడు. గాయం కారణంగా ప్రత్యర్థి ఒడెల్ కమరా (ఇంగ్లాండ్) 70 కేజీల ఫైనల్‌లో వాకోవర్ ఇవ్వడంతో హితేష్ విజేతగా నిలిచాడు.

- తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బిల్లుకు ఏప్రిల్ 8న గవర్నర్ ఆమోదం తెలిపారు.
- ఏప్రిల్ 14న బ్లూ ఆరిజన్ న్యూషెపర్డ్ రాకెట్ పూర్తిగా మహిళా సిబ్బందితో సబ్ ఆర్బిటల్ అంతరిక్ష ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తిచేసింది. ఈ ప్రయోగం టెక్సస్‌లోని వాన్‌హార్న్ నుంచి జరిగింది. విభిన్న రంగాలకు చెందిన ఆరుగురు ప్రముఖ మహిళలు ఈ ప్రయాణంలో పాల్గొన్నారు.
- ఇంటర్‌పోల్ కొత్తగా ఏర్పాటు చేసిన గవర్నెన్స్ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా యూఏఈ ఎన్నికైంది. ఫ్రాన్స్‌లోని లియోన్‌లో ఉన్న ఇంటర్‌పోల్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో యూఏఈకి చెందిన లెఫ్టినెంట్ కల్నల్ డానా హుమైద్ అల్ మార్జీ 67% ఓట్లతో విజయం సాధించారు.
- 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా అమెరికా నిలిచింది. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 2024-25లో 131.84 బిలియన్ డాలర్లుగా నమోదైంది. అమెరికా ఇలా భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా నిలవడం ఇది వరుసగా నాలుగో ఏడాది.
- తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (ఎస్‌హెచ్ఆర్‌సీ) ఛైర్మన్‌గా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ ఏప్రిల్ 17న బాధ్యతలు స్వీకరించారు.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను ఏప్రిల్ 17న అమల్లోకి తెచ్చింది. 2024, ఆగస్టులో ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది. రాష్ట్రాలకు దీనిపై రాజ్యాంగబద్ధ అధికారం ఉందని పేర్కొంటూ ఆయా వర్గాల వెనుకబాటుతనం ఆధారంగా రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవచ్చని పేర్కొంది.
- భారత స్టార్ క్యూయిస్ట్ సౌరవ్ కొఠారి ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ (టైమ్డ్ ఫార్మాట్)-2025 విజేతగా నిలిచాడు. సౌరవ్ తండ్రి మనోజ్ కొఠారి కూడా టైమ్డ్ ఫార్మాట్‌లో 1990లో ప్రపంచ విజేతగా నిలిచాడు.
- మానవ వారసత్వాన్ని భద్రంగా ఉంచే యునెస్కో మెమొరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో భారతీయ సంస్కృతి, వారసత్వ ప్రతీక అయిన భగవద్గీత, భరతముని రచించిన నాట్యశాస్త్ర లిఖిత ప్రతులకు చోటు దక్కింది.
- ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) యంగ్ గ్లోబల్ లీడర్ అవార్డును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ప్రకటించారు.



గాజాపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో రెండు చేతులు కోల్పోయిన పాలస్తీనా బాలుడు మహమ్మద్ అజ్జూర్ (9) చిత్రం వరల్డ్ ప్రెస్ ఫొటో ఆఫ్ ది ఇయర్ 2025గా ఎంపికైంది. ఖతర్ కేంద్రంగా పనిచేస్తున్న పాలస్తీనియన్ మహిళా ఫొటోగ్రాఫర్ సమర్ అబు ఎలౌఫ్ 'ది న్యూయార్క్ టైమ్స్' కోసం ఈ ఫొటో తీశారు.

- ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారుల రిజర్వేషన్‌ను రెండు నుంచి మూడు శాతానికి పెంచుతూ ఏపీ ప్రభుత్వం ఏప్రిల్ 19న ఉత్తర్వులు వెలువరించింది.
- ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్ (ఐబీసీఏ) ప్రధాన కార్యాలయం, సచివాలయాలను భారత్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.
- ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ) ఉపాధ్యక్షుడిగా భారత మాజీ ఆర్థిక కార్యదర్శి అజయ్ భూషణ్ ప్రసాద్ పాండే నియమితులయ్యారు.
- క్యాథలిక్కుల అత్యున్నత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఏప్రిల్ 21న మరణించారు. అర్జెంటీనాకు చెందిన ఈయన వాటికన్ చరిత్రలోనే తొలి లాటిన్ అమెరికన్ పోప్‌గా చరిత్ర సృష్టించారు. పోప్ అసలు పేరు జోర్జ్ మారియో బెర్గోగ్లియా.
- డెజర్ట్ ఫ్లాగ్-10 పేరిట వైమానిక విన్యాసాలను ఏప్రిల్ 21 నుంచి మే 8 వరకు యూఏఈలో నిర్వహించారు. భారత్ నుంచి మిగ్-29, జాగ్వార్ యుద్ధ విమానాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి.



భూమి నుంచి 120 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న 'కె2-18బి' అనే గ్రహంపై జీవం ఉందని బ్రిటన్‌లోని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం పరిశోధకులు గుర్తించారు. సముద్ర జలాల్లోని కొన్ని సూక్ష్మజీవులు ఉత్పత్తి చేసే అణువుల జాడను దీనిపై కనుక్కున్నట్లు తెలిపారు.

- సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ దినేష్ మహేశ్వరి 23వ లా కమిషన్ ఆఫ్ ఇండియా ఛైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. 23వ లా కమిషన్ అధికారికంగా 2024, సెప్టెంబరు 1న ఏర్పడింది. 2027, ఆగస్టు 31 వరకు ఇది కొనసాగుతుంది.
- ఇస్రో మాజీ అధిపతి, పద్మవిభూషణ్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరి రంగన్ (84) ఏప్రిల్ 25న బెంగళూరులో మరణించారు.
- లారెస్ వరల్డ్ స్పోర్ట్స్ అవార్డ్స్ - 2025ను స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో ప్రదానం చేశారు. 25 ఏళ్ల స్వీడిష్ - అమెరికన్ పోల్‌వాల్టర్ మోండో డుప్లాంటిస్ లారెస్ వరల్డ్ స్పోర్ట్స్ మ్యాన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యాడు. వరల్డ్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్ పురస్కారాన్ని అమెరికా జిమ్నాస్ట్ సిమోన్ బైల్స్ గెలుచుకుంది.
- భారత గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి ఫిడే మహిళల గ్రాండ్ ప్రి టైటిల్‌ను గెలుచుకుంది.
- దేశంలోనే తొలి క్వాంటమ్ కంప్యూటింగ్ గ్రామాన్ని ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.




రచయిత: సీహెచ్.కృష్ణప్రసాద్



(c) eenadu

# ఆంగ్లేయుల పాలిట వరంగా.. అస్థిరత.. వారసత్వ పోరు!

## ఈస్ట్ ఇండియా కంపెనీ అధికార స్థాపన

బ్రిటిష్ వారి సామ్రాజ్యవాద దాహానికి భారతదేశంలోని స్వదేశీ సంస్థానాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. ఆంగ్లేయుల చట్టాలు, సైన్యసహకార పద్ధతి, అనైతిక విధానాల కారణంగా బెంగాల్, మైసూర్, నిజాం, మరాఠా రాజ్యాలు కంపెనీ ఛత్రం కిందికి వచ్చాయి. పంతొమ్మిదో శతాబ్దం ప్రథమార్ధం చివరి నాటికి దేశంలో మిగిలిన ఒకే ఒక స్వతంత్ర రాజ్యం సిక్కు రాజ్యం. రంజిత్ సింగ్ మరణంతో అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని, అంతర్యుద్ధాలు, వారసత్వ రాజకీయలను రెచ్చగొట్టి సిక్కు రాజ్యాన్ని హస్తగతం చేసుకున్నారు.

ఏపీపీఎస్సీ పరీక్షల ప్రత్యేకం

భారతదేశ చరిత్ర

### పంజాబ్ ఆక్రమణ

మొగల్ సామ్రాజ్యం బలహీనపడిన తర్వాత 18వ శతాబ్దంలో పంజాబ్‌లో 12 చిన్న సిక్కు రాజ్యాలు ఏర్పడ్డాయి. ఈ రాజ్యాలను 'మిజిల్' అని, వీటి పాలకులను మిజిల్‌దార్‌లు అనేవారు.

- ఈ సిక్కు రాజ్యాల్లో 'సుకర్ చెకియ మిజిల్' అత్యంత ముఖ్యమైంది. 1792లో ఈ రాజ్యానికి రంజిత్ సింగ్ పాలకుడయ్యాడు. ఇతడి సుదీర్ఘ పాలనలో సుకర్ చెకియ బలమైన రాజ్యంగా అవతరించింది. అనేక మిజిల్‌లను జయించి, లాహోర్ రాజధానిగా బలమైన సిక్కు రాజ్యాన్ని నిర్మించాడు. భారతదేశంలో ఇది ఆంగ్లేయుల తర్వాత అత్యంత బలమైన రాజ్యంగా అవతరించింది.

### రంజిత్ సింగ్

1780లో జన్మించాడు. తండ్రి పేరు మహాన్‌సింగ్. ఇతడు సిక్కు సమాఖ్య సుకర్ చెకియ మిజిల్ నాయకుడు.

- తండ్రి మరణంతో రంజిత్ సింగ్ పన్నెండేళ్ల వయసులోనే సమాఖ్య అధిపతిగా బాధ్యతలు చేపట్టాడు.
- చిన్న వయసులోనే వ్యాధికి గురై ఒక కంటిని కోల్పోయాడు.
- 1799లో లాహోర్‌ను స్వాధీనం పరచుకుని, రాజధానిగా చేసుకున్నాడు. 12 చిన్న సిక్కు రాజ్యాలను (సమాఖ్యలు), ఇతర చిన్న రాజ్యాలను జయించి 1801లో మహారాజు అయ్యాడు.
- కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రతిభావంతులకు ఉద్యోగాలిచ్చాడు.
- ఆఫ్ఘన్ దండయాత్రలను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. ఇతడికి షేర్ - ఇ - పంజాబ్ (పంజాబ్ సింహం) అనే బిరుదు ఉంది.
- గురునానక్, గురుగోబింద్ సింగ్‌ల చిత్రాలను తన నాణేలపై ముద్రించాడు.
- ఇతడు సైనికులు, ఉద్యోగులు/అధికారులకు నెలవారీ జీతాలు చెల్లించే పద్ధతిని ప్రవేశపెట్టాడు. దీన్ని మహాదారీ పద్ధతి అని పిలుస్తారు.
- రంజిత్ సింగ్ అమృత్‌సర్‌లోని హర మందిర్ సాహిబాకు బంగారు తాపడం చేయించడంతో స్వర్ణ దేవాలయంగా పేరుగాంచింది.
- సుదీర్ఘ పాలనలో ఎన్నడూ ఆంగ్లేయులతో ఘర్షణ పడకుండా సత్సంబంధాలు నెలకొల్పాడు. 1809లో ఆంగ్లేయులతో అమృత్‌సర్ సంధి కుదుర్చుకుని, సట్లెజ్ నదిని రాజ్యానికి సరిహద్దుగా చేసుకున్నాడు.
- ఆఫ్ఘన్ యువరాజు షాసుజాకు (అహ్మద్‌షా అబ్దాలీ మనవడు) ఆశ్రయం కల్పించి, అతడి నుంచి కోహినూర్ వజ్రం పొందాడు. కోహినూర్ వజ్రం మొగలుల నుంచి నాదిర్షాకు, నాదిర్షా నుంచి అహ్మద్‌షా అబ్దాలీకి, చివరిగా అబ్దాలీ కుమారుడు షాసుజాకు చేరింది)
- రంజిత్ సింగ్ 1839 జూన్‌లో అనారోగ్యానికి గురై మరణించాడు.

### సింధ్ ఆక్రమణ (1843)

1839లో సింధ్ పాలకుడు షేర్ మహమ్మద్ ఆంగ్లేయులతో సైన్య సహకార ఒప్పందం కుదుర్చుకుని రక్షణ బాధ్యతలు ఆంగ్లేయులకు అప్పజెప్పాడు. సైన్య సహకార పద్ధతికి ఒప్పుకున్న ఆంగ్లేయులు సింధ్‌ను రక్షించడం విస్మరించి, ఆ రాజ్యాన్ని ఆక్రమించడంలో వారి సామ్రాజ్య విధానం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. 1843లో గవర్నర్ జనరల్ లార్డ్ ఎల్లెన్‌బరో ఆదేశాలతో సింధ్ రాజ్యానికి రెసిడెంట్‌గా పనిచేస్తున్న సర్ ఛార్లెస్ నేపియర్ సింధ్‌ను జయించాడు. సింధ్‌ను జయించిన నేపియర్ కూడా ఇది అనైతికమని వ్యాఖ్యానించాడు.



రచయిత

డాక్టర్ ఎం. రవి కుమార్

విషయ నిపుణులు

### మొదటి ఆంగ్లో-సిక్కు యుద్ధం (1845-46)



ఈ యుద్ధం హార్డింజ్ - I గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియాగా ఉన్న కాలంలో జరిగింది. రంజిత్ సింగ్ మరణించిన (1839) తర్వాత అతడి వారసులు సింహాసనం కోసం కలహానికి దిగారు. దీంతో రాజ్యంలో అస్థిరత ఏర్పడింది.

- రంజిత్ సింగ్ తర్వాత సింహాసనాన్ని అధిష్టించిన ఖరక్ సింగ్, నౌనిహాల్ ఇద్దరూ అసమర్థులు, బలహీనులు. వీరి తర్వాత రంజిత్ సింగ్ కుమారుడు, మైనర్ బాలుడైన దిలీప్ సింగ్ సింహాసనం అధిష్టించాడు. ఇతడికి తన తల్లి జిందాన్ సంరక్షకురాలిగా ఉంటూ పరిపాలన కొనసాగించింది.
- రంజిత్ సింగ్ తన కాలంలో సైనిక ప్రభుత్వాన్ని స్థాపించాడు. తర్వాతి కాలంలోని రాజకీయ నేపథ్యంతో ఈ సైన్యమే అల్లర్లకు కారణమైంది, తద్వారా పంజాబ్‌లో అశాంతి ఎక్కువైంది. తిరుగుబాట్లు అధికమయ్యాయి.
- ఈ సమయంలోనే ఆంగ్లేయులు తమ సైనిక సంపత్తిని మరింత పెంచుకోవడంతో సిక్కు సైనికుల్లో అనుమానాలు ఎక్కువయ్యాయి. బ్రిటిష్ వారి సైనిక కదలికలతో సిక్కులు తమ భూభాగాన్ని ఆంగ్లేయులు ఆక్రమించనున్నారని అనుమానించారు.
- ఈ పరిమాణాలను గమనిస్తున్న మహారాణి జిందాన్ అమృత్‌సర్ సంధిని ఉల్లంఘించి, సట్లెజ్ నదిని దాటి ఆంగ్లేయులను ఎదుర్కోవాల్సిందిగా తమ సైనికులను ఆదేశించింది.
- మొదటి ఆంగ్లో - సిక్కు యుద్ధం పలు ప్రాంతాల్లో జరిగింది. వాటిలో ముఖ్యమైనవి.. ముడికి, ఫిరోజ్‌పూర్, బుద్దేవాల్, సోబ్రాన్.
- ఆంగ్లేయుల ఆధునిక ఆయుధ సంపత్తి ముందు సిక్కు సైన్యం నిలవలేకపోయింది. చివరికి సిక్కులు ఓడిపోయారు.
- ఈ యుద్ధం 1846లో లాహోర్ సంధితో ముగిసింది. సంధి ప్రకారం జలంధర్ అంతర్వేదిని ఆంగ్లేయులు ఆక్రమించారు.
- ఈ సంధి నిబంధనల మేరకు సిక్కులు ఆంగ్లేయులకు కోటిన్నర రూపాయలు చెల్లించాలి. అయితే సిక్కుల వద్ద అంత సొమ్ము లేకపోవడంతో వారు కశ్మీర్‌ను ఆంగ్లేయులకు ఇచ్చేశారు. తర్వాత బ్రిటిష్ వారు కశ్మీర్‌ను గులాబ్ సింగ్‌కు అమ్మారు.
- పంజాబ్ మీదుగా ఆంగ్లేయుల సైనికులను వెళ్లనివ్వాలనేది కూడా సంధి ఒప్పందం.
- 1846లోనే భైరవాల్ అనే మరో సంధిని కూడా కుదుర్చుకున్నారు. దీని ప్రకారం రాజు యుక్తవయసుకు వచ్చే వరకు ఆంగ్ల సైన్యం లాహోర్‌లో రక్షణార్థం ఉంటుంది. దీనికి అయ్యే ఖర్చు సిక్కులే భరించాలి. పాలనా వ్యవహారాల కోసం హెన్రీ లారెన్స్‌ను ఆంగ్ల రెసిడెంట్ అధికారిగా నియమించారు. దీంతో దిలీప్ సింగ్ నామమాత్రపు రాజుగా మిగిలిపోయాడు.

### రెండో ఆంగ్లో - సిక్కు యుద్ధం (1848 - 49)



గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియాగా లార్డ్ డల్హౌసీ ఉన్న కాలంలో ఈ యుద్ధం జరిగింది.

- డల్హౌసీకి సామ్రాజ్య కాంక్ష అధికం. యుద్ధాలతో పాటు అనేక విధానాలు అవలంబించి భారతదేశంలోని పలు రాజ్యాలను బ్రిటిష్ వారి అధీనంలోకి తెచ్చాడు.
- ఇతడు తన పాలనా కాలంలో రాజ్య సంక్రమణ సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టాడు. దీని ప్రకారం స్వదేశీ రాజులు పుత్రులు లేకుండా మరణిస్తే వారి రాజ్యాన్ని కంపెనీ పాలన కిందికి తేవడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఈ సిద్ధాంతం ప్రకారం దత్తతను నిరాకరించారు.
- ఈ క్రమంలోనే డల్హౌసీ చూపు పంజాబ్ రాజ్యంపై పడింది. సంపన్న రాజ్యమైన పంజాబ్‌ను కంపెనీ పాలన కిందికి తేవాలని అనుకున్నాడు.
- సిక్కులపై అణచివేత, పరిపాలనా విధానంలో ఆంగ్లేయుల జోక్యం అధికమవడంతో మహారాణి జిందాన్ విసుగు చెందింది.
- ఇదే రెండో ఆంగ్లో - సిక్కు యుద్ధానికి ప్రధాన కారణంగా నిలిచింది. అంతేకాకుండా ముల్తాన్ దివాన్ మూలరాజు సైతం బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేశాడు. ఇతడు షేర్‌సింగ్ నాయకత్వంలో ఆంగ్లేయులపైకి సేనలను పంపాడు.
- సర్ హ్యూగో నాయకత్వంలో బ్రిటిష్ సేనలు రాంనగర్ యుద్ధం (1848), చిలియన్ వాలా యుద్ధం, గుజరాత్ యుద్ధంలో (1849) సిక్కులను పూర్తిగా ఓడించాయి. దీంతో డల్హౌసీ పంజాబ్‌ను బ్రిటిష్ సామ్రాజ్యంలో విలీనం చేశాడు.
- మహారాజా దిలీప్ సింగ్ పదవిని రద్దు చేసి, అతడిని తల్లి జిందాన్‌తో పాటు ఇంగ్లండ్‌కు పెన్షనర్లుగా పంపాడు. వీరు విక్టోరియా మహారాణిని కలిసి కోహినూర్ వజ్రాన్ని కానుకగా అందజేశారు. ఆనాటి నుంచి కోహినూర్ వజ్రం శాశ్వతంగా బ్రిటిష్ రాజవంశం అధీనంలోనే ఉంది. 1853లో జాన్‌లారెన్స్‌ను పంజాబ్ తొలి కమిషనర్‌గా నియమించారు.
- యుద్ధాల ద్వారా ఆంగ్లేయులు జయించిన చివరి రాజ్యం పంజాబ్. పంజాబ్ ఆక్రమణ తర్వాత ఆంగ్లేయులతో పోరాడే సామర్థ్యం ఉన్న రాజ్యాలు భారతదేశంలో అంతరించిపోయాయి.
- రాజ్యాలన్నీ ఆంగ్లేయులతో సైన్య సహకార ఒప్పందం చేసుకుని వారికి దాసోహమయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో భారత భూభాగాలను ఆక్రమించుకోవడానికి ఆంగ్లేయులు అనేక రకాల ఇతర వ్యూహాలను రచించారు.

## Word of the Day 873

### Offensive

***Telugu meaning:*** దూకుడు, దాడి చేయగల

***English meaning:*** The word offensive (అఫెన్సివ్) is an adjective that describes something that causes anger, displeasure, or insult to people.

***Synonyms:*** Abusive, Objectionable

***Antonyms:*** Polite, Respectful

***Usage:*** **1.** His offensive remarks during the meeting offended several senior officials.

**2.** The advertisement was removed after viewers complained that its content was offensive.

## కరెంట్ అఫైర్స్



సుప్రీంకోర్టులో భారత ప్రభుత్వ అదనపు సొలిసిటర్ జనరల్‌గా తెదేపా మాజీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ 2025, డిసెంబరు 23న నియమితులయ్యారు. ఆయన బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మూడేళ్లపాటు లేదా తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకూ ఈ పదవిలో కొనసాగుతారు. రవీంద్రకుమార్ 1983లో ఆంధ్రప్రదేశ్ బార్‌కౌన్సిల్‌లో నమోదై న్యాయవాద వృత్తి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం, ఏపీఎస్ఆర్టీసీ, ఏపీ విద్యుత్తు బోర్డు, ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ డిస్కంల స్టాండింగ్ కౌన్సెల్‌గా పనిచేశారు.



దేశ చరిత్రలో తొలిసారిగా 6,100 కిలోల బరువైన బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ఇస్రో ప్రవేశపెట్టింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్-షార్ నుంచి 2025, డిసెంబరు 24న ఉపగ్రహాన్ని తీసుకుని అత్యంత శక్తిమంతమైన బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం3-ఎం6 నింగిలోకి దూసుకెళ్లింది. దేశ తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్'లో ఎల్‌వీఎం3 రాకెట్‌నే ఉపయోగించనున్నారు.

- అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించిన అత్యంత బరువైన బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహాన్ని ఇస్రో 518.5 కి.మీ. ఎత్తులో కక్ష్యలోకి ప్రవేశపెట్టింది.



దిల్లీ ఐఐటీ శాస్త్రవేత్తలు డెన్మార్క్, జర్మనీలకు చెందిన శాస్త్రవేత్తలతో కలిసి 'ఆర్టిఫిషియల్లీ ఇంటెలిజెంట్ ల్యాబ్ అసిస్టెంట్' (అయిలా) అనే సరికొత్త కృత్రిమ మేధ పరికరాన్ని రూపొందించారు. శాస్త్రవేత్తల మాదిరిగానే వైజ్ఞానిక ప్రయోగాలను నిర్వహించే సామర్థ్యం వీటికి ఉంటుంది.

- అతి సూక్ష్మస్థాయిలో పదార్థాలను విశ్లేషించే అటామిక్ ఫోర్స్ మైక్రోస్కోప్‌పై అయిలా సాయంతో పరిశోధన నిర్వహించారు. అయిలా అత్యంత సంక్లిష్టమైన ఈ పరికరాన్ని సమర్థంగా ఉపయోగించగలుగుతోంది.

దిత్వా తుపాను కారణంగా అతలాకుతలమైన శ్రీలంకకు భారత్ 45 కోట్ల డాలర్ల ఆర్థిక సాయం ప్రకటించింది. శ్రీలంక పునర్నిర్మాణానికి భారత్ స్థిరమైన నిబద్ధతతో ఉందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. భారత ప్రధానమంత్రి మోదీ తరఫున ప్రత్యేక రాయబారిగా ఆయన శ్రీలంకకు వెళ్లారు.

మరిన్ని కరెంట్ అఫైర్స్ కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

## అంతర్జాతీయ అంటువ్యాధుల సంసిద్ధత దినోత్సవం

డిసెంబరు 27

చరిత్రలో ఈనాడు

అంటువ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా డిసెంబరు 27న 'అంతర్జాతీయ అంటువ్యాధుల సంసిద్ధత దినోత్సవం'గా (International Day Of Epidemic Preparedness) నిర్వహిస్తారు. ప్రపంచవ్యాప్తంగా అంటువ్యాధుల నివారణ, సంసిద్ధత, సహకారాలను పెంపొందించే కార్యక్రమాలు చేపట్టడం ఈ రోజు ముఖ్య ఉద్దేశం.

### అంటువ్యాధి అంటే?

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రకారం, ఒక సమాజంలో లేదా ప్రాంతంలో అనారోగ్య సంఘటనలు సాధారణం కంటే ఎక్కువగా నమోదు కావడాన్ని అంటువ్యాధిగా పేర్కొంటారు. ఇవి ఒక నిర్దిష్ట కాలపరిమితిలో సంభవిస్తాయి. రుగ్మత కారకం, దీనికి గురైన జనాభా పరిమాణం, రకం, గతంలో ఆ వ్యాధికి గురికావడం, ప్రదేశం లాంటి అనేక కారకాలు అంటువ్యాధుల ఉనికిని సూచించే కేసుల సంఖ్యను ప్రభావితం చేస్తాయి.

- జలుబు, వైరల్ ఫీవర్ లాంటి వాటి నుంచి కరోనా వైరస్ వరకు అన్నీ అంటువ్యాధులే. సూక్ష్మజీవులతోపాటు హెల్మింథిస్ వర్గానికి చెందిన పరాన్న జీవులు, ఈగలు, దోమలు లాంటి కీటకాల ద్వారా కూడా ఈ వ్యాధులు విస్తరిస్తున్నాయి.

### చారిత్రక నేపథ్యం

అంటువ్యాధులకు సంసిద్ధత, నివారణ, వాటికి వ్యతిరేకంగా ప్రజలు - ప్రభుత్వాలు - దేశాల భాగస్వామ్యానికి ఉన్న ప్రాముఖ్యతను ఐక్యరాజ్యసమితి గుర్తించింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రతికూల పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రతిస్పందించడానికి, అంటువ్యాధుల నిర్వహణపై అవగాహన కోసం ఒక రోజును ఏర్పాటు చేయాలని భావించింది. అందుకే ప్రపంచవ్యాప్తంగా ఏటా డిసెంబరు 27న 'అంతర్జాతీయ అంటువ్యాధుల సంసిద్ధత దినోత్సవం'గా జరుపుకోవాలని 2020లో తీర్మానించింది. నాటి నుంచి ఏటా దీన్ని నిర్వహిస్తున్నారు.




అంటువ్యాధులు వ్యాపించే తీరు, గతంలో అడిగిన ప్రశ్నలు - జవాబుల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

## జనరల్ స్టడీస్ - రసాయనశాస్త్రం

### కేంద్రక రసాయనశాస్త్రం




#### పరమాణు సంఖ్య

పరమాణువులోని ప్రోటాన్‌ల సంఖ్యను పరమాణు సంఖ్య అంటారు.

- దీన్ని Z అనే అక్షరంతో సూచిస్తారు.
- ఒక తటస్థ పరమాణువులోని ఎలక్ట్రాన్‌ల సంఖ్య పరమాణు సంఖ్యకు సమానం.

#### పరమాణు ద్రవ్యరాశి సంఖ్య

పరమాణువులోని ప్రోటాన్, న్యూట్రాన్ల సంఖ్యల మొత్తాన్ని పరమాణు ద్రవ్యరాశి సంఖ్య అంటారు.

- ద్రవ్యరాశి సంఖ్యను A అనే అక్షరంతో సూచిస్తారు.
- ఒకే పరమాణు సంఖ్య, వేర్వేరు ద్రవ్యరాశి సంఖ్యలను కలిగిన పరమాణువులను 'ఐసోటోప్'లు అంటారు.

#### సహజ రేడియోధార్మికత

పరమాణు సంఖ్య 82 కంటే ఎక్కువ ఉన్న కొన్ని పరమాణువుల కేంద్రకాలు అస్థిరత్వాన్ని కలిగి ఉంటాయి. అవి స్థిరత్వాన్ని పొందడానికి వాటంతటవే $\alpha$, $\beta$, $\gamma$ కిరణాలతో విఘటనం చెందే దృగ్విషయాన్ని 'సహజ రేడియోధార్మికత' అంటారు.

#### కేంద్రక సంలీనం

రెండు తేలికైన పరమాణు కేంద్రకాలు కలిసి ఒక భారమైన కేంద్రకంగా మారే ప్రక్రియే కేంద్రక సంలీనం. ఈ ప్రక్రియలో అధిక శక్తి విడుదలవుతుంది.

#### అర్ధజీవితకాలం

ఒక రేడియోధార్మిక పదార్థం విఘటనం చెంది, తన అసలు ద్రవ్యరాశి సగం ద్రవ్యరాశిగా మార్పు చెందేందుకు పట్టే కాలాన్ని 'అర్ధజీవితకాలం' అంటారు.

$\alpha$ - కణాలు, $\beta$ - కణాలు, $\gamma$ - కణాలు, సహజ రేడియోధార్మికత ప్రమాణాలు మొదలైన అంశాలతో పాటు, మాదిరి ప్రశ్నలతో సహా పూర్తి సమాచారం ఈ-బుక్ రూపంలో 'ఈనాడు ఈప్రతిభ' వెబ్‌సైట్‌లో 'జనరల్ స్టడీస్ ఈ-బుక్స్' కోర్సులో అందుబాటులో ఉంది. మరిన్ని వివరాలకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

## నోటిఫికేషన్స్

### ఫ్యాకల్టీ ఉద్యోగాలు

భోపాల్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) రెగ్యులర్ ప్రాతిపదికన పలు విభాగాల్లో ఫ్యాకల్టీ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. మొత్తం పోస్టుల సంఖ్య 77. దరఖాస్తు చివరి తేదీ 1 జనవరి 2026.

### కొచ్చిన్ షిప్‌యార్డ్‌లో పోస్టులు

కేరళలోని భారత ప్రభుత్వ మినీరత్న షెడ్యూల్ సంస్థ అయిన కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ వర్క్‌మెన్ కేటగిరీలో వివిధ టెక్నికల్, టెక్నికల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం పోస్టుల సంఖ్య 132. దరఖాస్తు రుసుము రూ.700. ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు చివరి తేదీ 12 జనవరి 2026.

### ఐసీఎస్ఐఎల్‌లో సైన్స్ గ్రాడ్యుయేట్ పోస్టులు

న్యూదిల్లీలోని ఇంటెలిజెంట్ కమ్యూనికేషన్ సిస్టమ్స్ ఇండియా లిమిటెడ్ ఒప్పంద ప్రాతిపదికన సైన్స్ గ్రాడ్యుయేట్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. మొత్తం పోస్టుల సంఖ్య 8. దరఖాస్తు రుసుము రూ.590. ఇంటర్వ్యూకు హాజరవ్వాల్సిన తేదీ 2 జనవరి 2025.

### దరఖాస్తు చేశారా..?

**కింది ఉద్యోగాలకు నేడే (డిసెంబరు 27) చివరి తేదీ**

- ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెదక్‌లో సీనియర్ కన్సల్టెంట్ పోస్టులు. బీఈ/బీటెక్, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉన్నవారు అర్హులు.
- రంగరాయ మెడికల్ కాలేజీ కాకినాడలో 34 పోస్టులు. డిగ్రీ, బీఎస్సీ, డిప్లొమా, ఇంటర్, టెన్త్‌లో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉన్నవారు అర్హులు.

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

## Time Speed Distance

**1.** A train moves 4 times as fast as a car. If the car covers 72 km in 90 minutes, how much distance (in km) will the train cover in 30 minutes?

A) 72 km B) 80 km
C) 96 km D) 108 km

**2.** How much time (in minutes) will Rahul take to cover 750 m, if he runs at a speed of 18 km/h?

A) 2 minutes B) 2.5 minutes
C) 3 minutes D) 3.5 minutes

**3.** Anita walks at a speed of 6 km/h and crosses a bridge in 20 minutes. What is the length of the bridge (in metres)?

A) 1800 m B) 2000 m
C) 2200 m D) 2400 m

**4.** Two trains of lengths 120 m and 90 m are moving in the same direction at speeds of 15 m/s and 9 m/s, respectively. How much time (in seconds) will the faster train take to completely cross the slower train?

A) 28 seconds B) 30 seconds
C) 35 seconds D) 40 seconds

**5.** A police officer is 240 metres behind a burglar. The police officer runs 36 metres per minute, while the burglar runs 24 metres per minute. In how much time will the police officer catch the burglar?

A) 15 minutes B) 18 minutes
C) 20 minutes D) 24 minutes

**6.** P and Q are two stations 300 km apart. A train starts from P towards Q at a speed of 75 km/h. After 1 hour, another train starts from Q towards P at a speed of 25 km/h. After how many hours from the start of the first train will the two trains meet?

A) 3 hours B) 3.25 hours
C) 4 hours D) 4.5 hours

**7.** A thief steals a bag and runs at a speed of 12 km/h. A policeman reaches the spot 5 minutes later and immediately starts chasing him. After 15 minutes of chasing, the distance between them is still 250 m. At what distance (from the spot of crime) will the policeman catch the thief and what is the speed of the policeman?

A) 2 km and 14 km/h
B) 5 km and 15 km/h
C) 3 km and 16 km/h
D) 3.5 km and 18 km/h

**8.** A person covers 50% of the distance from X to Y at 10 km/h, 30% of the remaining distance at 15 km/h, and the rest at 20 km/h. What is his average speed (in km/h) for the entire journey?

A) 12.9 km/h B) 13.5 km/h
C) 14 km/h D) 15 km/h

## Railway Exams

### Mathematics

**9.** Rohit completed a journey by car. He covered 30% of the total distance at 60 km/h, 50% of the distance at 90 km/h, and the remaining distance at 45 km/h. What is his average speed (in km/h) for the entire journey?

A) 60 km/h B) 64 km/h
C) 66.67 km/h D) 70 km/h

**10.** The speed of a vehicle increases by 3 km/h after every one hour. If the distance travelled in the first hour is 40 km, what is the total distance travelled in 10 hours?

A) 670 km B) 700 km
C) 535 km D) 730 km

**11.** Ravi travels a certain distance by bike. He covers 20% of the distance at 30 km/h, 50% of the distance at 60 km/h, and the remaining distance at 20 km/h. Find his average speed (in km/h) for the entire journey.

A) 33.3 km/h B) 36 km/h
C) 40 km/h D) 42 km/h

**12.** A car moves at one-fifth of its usual speed, due to which it takes 32 minutes extra to reach its destination. What is the usual time (in minutes) taken by the car to cover the same distance?

A) 6 minutes B) 8 minutes
C) 10 minutes D) 12 minutes

**13.** Two trains of equal length are running on parallel tracks in the same direction at speeds of 45 km/h and 63 km/h, respectively. The faster train completely passes the slower train in 40 seconds. What is the length of each train (in metres)?

A) 80 m B) 90 m
C) 100 m D) 120 m

**14.** A woman runs across a 1500 m long road in 5 minutes. Calculate her speed (in m/sec).

A) 4 m/sec B) 5 m/sec
C) 6 m/sec D) 7 m/sec

**15.** Rohan travelled for 5 hours at a speed of 70 miles per hour and for 5 hours at a speed of 50 miles per hour. What was his average speed (in miles per hour) for the entire journey?

A) 55 mph B) 58 mph
C) 60 mph D) 65 mph

Scan the QR code for Key

*These model questions were prepared by subject experts*

(c) eenadu